since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం, 10-05-2025
2

## రైతులకు అందుబాటులో జీలుగ విత్తనాలు

### మండల వ్యవసాయ అధికారిని కిరణ్మయి



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-** మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో 2025 సంవత్సరానికి వానకాలం పంట సీజన్ కు గాను 50 శాతం సబ్సిడీతో పచ్చి రొట్టు పైరుకు సంబంధించి జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారిని జి.కిరణ్మయి తెలిపారు. సోమవారం ఆమె మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కిరణ్మయి మాట్లాడుతూ, జీలుగ విత్తనాలు 30 కిలోల బస్తా రైతుకు 2137.50 పైసలకు లభిస్తుందని, రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ తో వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని సూచించారు. జీలుగ విత్తనాలు క్షార గుణం గల భూములు అనగా చౌడు భూములు, వరి పండించే భూములో వెయ్యాలన్నారు. ఎకరానికి 10 నుండి 12 కిలోల జీలుగ విత్తనాలు పొలం మొత్తం సమంగా చల్లాలని, దీనిని పూత దశలో కలియ దున్నడంతో ఎకరానికి 6 నుండి 8 టన్నుల పచ్చి రొట్ట లభిస్తుందని తెలిపారు. అదే విధంగా ఎకరానికి 30- 32 కిలోల నత్రజనిని అందిస్తుందని, మొక్కల్లో 0.6 శాతం భాస్వరం, 1.2 శాతం పొటాష్ ఉంటాయని వివరించారు. పచ్చి రొట్టు వాడకం వల్ల ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. వీటిలో సేంద్రీయ పదార్థం ఉంటుందని, దీంతో సూక్ష్మజీవులు విస్తారంగా వృద్ధి చెంది, భూసారం పెరుగుతుందన్నారు. భూమిని గుల్ల పరిచి, నీటి నిలువ సామర్థ్యం పెంచుతుందని, నేలలో లభ్యం కాని రూపంలో ఉన్న అనేక పోషకాలు లభ్య రూపంలో మారుస్తామని తెలిపారు. వివిధ రకాల పచ్చిరొట్టు పైర్లు పుష్ప జాతికి చెందినవని, అందుచేత గాలిలోని నత్రజనిని స్థిరీకరిస్తాయన్నారు. సమస్యాత్మక నేలలు అయినటువంటి తెల్ల చౌడు, నల్ల చౌడు నేలలను నివారిస్తాయని, భాస్వరం, గంధకం లాంటి పోషకాలు గణనీయంగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్.కనకరాజు పాల్గొన్నారు.

## ఉద్యోగులందరూ రక్షణతో విధులు నిర్వహించాలి

### ఏరియా జిఎం జి దేవేందర్

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



సింగరేణిలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ ఫాటల్ ఫ్రీ జూన్ - 2025 నెలగా మార్చడానికి రక్షణతో విధులు నిర్వహించాలని ఏరియా జిఎం జి దేవేందర్ పిలుపునిచ్చారు. సోమవారం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ లో నిర్వహించిన ప్రత్యేక భద్రత అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జూన్ మాసంలో సింగరేణిలో ఏదో ఒకచోట గనిలో ప్రమాదాలు జరిగి, కార్మికుల మరణాలు సంభవిస్తున్నాయని, ప్రమాదాల నివారణకై గత మూడు సంవత్సరాలుగా ప్రతి జూన్ మాసంలో ఫాటల్ ఫ్రీ జూన్ పేరుతో ఉద్యోగుల్లో రక్షణ పై అవగాహన పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. ఉద్యోగులు రక్షణ సింగరేణి బాధ్యత అని, ఉద్యోగులు రక్షణతో పని చేయాలని, ఉద్యోగుల రక్షణపై వారి కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారన్నారు. రక్షణ అనేది ఇంటి నుంచే ప్రారంభం కావాలని సూచించారు. ఉద్యోగులు భద్రతపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని చేసి, సింగరేణి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జిఎం రఘు కుమార్, ఏజిఎం ఈ అండ్ ఎం వై వెంకటరమణ, ఏరియా రక్షణ అధికారి మాటూరి రవీందర్, వర్క్ షాప్ ఇంచార్జ్ దూప్ సింగ్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి ఏరియా ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, వర్క్ షాప్ పిట్ కార్యదర్శి ప్రభాకర్ శర్మ, వర్క్ షాప్ అధికారులు దండే సదానందం, వి హరికృష్ణ, నాగుల శ్రీనివాస్, వర్క్ షాప్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుదారులకు ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సోమవారం ప్రకటనలో తెలిపారు. రేషన్ కార్డుదారులు జూన్, జులై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ సన్న బియ్యం ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల నుండి జూన్ 30 వరకు పొందవచ్చునని తెలిపారు. జిల్లాలో తలెత్తిన సాంకేతిక సమస్యలను ఈ పాస్ ఇంజనీర్ల తో పరిష్కరించడం జరుగుతుందని, జిల్లాలో సరిపడా బియ్యం నిల్వలు ఉన్నాయని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. మండల తహశీల్దార్లు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి తమ పరిధిలో రేషన్ బియ్యం పంపిణీ ప్రక్రియను పర్యవేక్షిస్తారని, జిల్లాలో ఇప్పటివరకు 43.35 శాతంతో 87, 552 మంది లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రేషన్ డీలర్ కానీ, కార్డుదారులు కానీ రేషన్ సన్న బియ్యం పక్కదారి మళ్లించి, విక్రయించినట్లయితే తెలంగాణ ప్రజా పంపిణీ వ్యవస్థ చట్టం ప్రకారం సదరు రేషన్ డీలర్ లైసెన్స్ రద్దు చేయడమే కాకుండా క్రిమినల్ కేసు నమోదు చేయడం జరుగుతుందని, రేషన్ కార్డుదారుడు విక్రయించినట్లయితే సదరు కార్డును రద్దు పరచి, క్రిమినల్ కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

## అర్హులకే రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

### బిజెపి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



అర్హులైన వారికే రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని భారతీయ జనతా పార్టీ(బిజెపి) జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బిజెపి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర గౌడ్ మాట్లాడుతూ, అర్హులైన పేదలకు రాజీవ్ యువ వికాసం ఇవ్వాలని, సిబిల్ స్కోర్ తో సంబంధం లేకుండా పాన్ కార్డుని పరిగణలోకి తీసుకోకుండా,ఆర్థికంగా ఇబ్బందులు ఉండి, నిజమైన అర్హులకు రాజీవ్ యువ వికాసం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిబిల్ స్కోర్ కేవలం ఆర్థికంగా సమర్థులై ఉన్నవారికి, బ్యాంకులలో డబ్బులు ఉన్న వారికి మాత్రమే సిబిల్ స్కోర్ ఉండడం జరుగుతుందని, ఎవరైతే వారి ఆర్థిక పరిస్థితి బాగలేక బంగారం తాకట్టు పెట్టి, అప్పులు తీసుకొని, కట్టలేని పరిస్థితిలో ఉన్న వారికి సిబిల్ స్కోర్ తక్కువగా ఉండటం జరుగుతుందన్నారు.

డబ్బులు ఉన్నవారికే రాజీవ్ యువ వికాసం ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇదే విధంగా ఇల్లు లేని వారికి, నిజమైన లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొన్ని ప్రాంతాలలో కేవలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు మాత్రమే లిస్టులో చేర్చడం వారికే ప్రభుత్వ పథకాలు ఇచ్చే ప్రయత్నం జరుగుతుందని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ స్పందించి, లబ్ధిదారుల జాబితాను తమకు అందజేస్తే, అందులో ఎవరు అసలైన అర్హులు, అర్హులు కారో తదితర పూర్తి వివరాలు కలెక్టర్ కు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పెద్దపల్లి పురుషోత్తం, పట్టి వెంకట కృష్ణ, దుర్గం అశోక్, ఆకుల అశోక్ వర్ధన్, ఎనగందుల కృష్ణ మూర్తి, జివి ఆనంద్ కృష్ణ, పులగం తిరుపతి, సత్రం రమేష్, అమిరిశెట్టి రాజు, బొలిశెట్టి అశ్విన్,కాశెట్టి నాగేశ్వర్ రావు, డివి దీక్షితులు, మంత్రి రామన్న,సంజీవ్ రెడ్డి, ఈర్ల సదానందం, బుద్దారపు రాజమౌళి,కర్రె చక్రి,ఆకుల నరేందర్, బింగి సత్యనారాయణ,మల్కా రాజేశం,తడూరి మహేష్లు పాల్గొన్నారు.

## నానో యూరియాతో అధిక దిగుబడి

### ఏఈఓ ముత్యం తిరుపతి

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



నానో యూరియా నిదానంగా మొక్కకు అందుతూ, మొక్క శాఖీయ ఎదుగుదలకు తోడ్పడుతుందని, దీంతో అధిక వినియోగానికి, అధిక దిగుబడులకు నానో యూరియా తోడ్పాటు అందిస్తుందని మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి తెలిపారు. మండలంలోని గుడిపల్లి వెంకటాపురం గ్రామంలో సోమవారం రైతులకు నానో యూరియా వినియోగం, ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ, నానో యూరియా సాధారణ యూరియా బస్తాతో పోలిస్తే, తక్కువ పరిణామం కలిగి, అంతే స్థాయి పోషకలను అందిస్తుందన్నారు. అదేవిధంగా తక్కువ ధరలో, ఎక్కువ పోషకాలతో లభ్యతో పాటు పొలానికి అందించడానికి సులువుగా ఉంటుందని తెలిపారు. నానో యూరియా ద్రవ రూపంలో ఉండి, పై పాటుగా పంటపై పిచ్చికారీ చేయడంతో, తక్కువ ఖర్చుతో పాటు సమయం ఆదా అవుతుందని వివరించారు. అదేవిధంగా పర్యావరణ హితంగా ఉండి, భూమి, భూగర్భ జల కాలుష్యాన్ని తగ్గిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో కలిగే యూరియా కొరతను అధిగమించడానికి నానో యూరియా ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుందని తెలిపారు. రైతులు నానో యూరియా వినియోగానికి మొగ్గు చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

## బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనకు సమిష్టిగా కృషి చేద్దాం

### జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



జిల్లాలో బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనకు సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ పిలుపునిచ్చారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం భవన నిర్మాణ కార్మికులు, పెయింటర్స్ తో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ, 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టకూడదని, ఎవరైతే 18 సంవత్సరాల లోపు పిల్లలతో పని చేయించినట్లయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎక్కడైనా బాల కార్మికులు పని నిపిస్తే, టోల్ ఫ్రీ నెంబర్ 1098 లో సమాచారం అందించాలని,అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరం సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎల్ఓ రామ్మోహన్, డిసిపిఓ ఆనంద్,జిల్లా బాలల పరిరక్షణ విభాగం,చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది,భవన నిర్మాణ కార్మికులు, పెయింటర్ లు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 135 ఫిర్యాదులు



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 135 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ లతో పాటు, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, ఏసీపీ వెంకటేశ్వర్ రావు లకు అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా రావుజి సంఘం పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

నిజామాబాద్ నగరంలోని నాందేవ్ వాడ లో గల రావూజీ సంఘం పాఠశాల పూర విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. రావూజీ సంఘం హై స్కూల్ లో 2005 - 2006 సంవత్సరం ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముందుగా ఉపాధ్యాయులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 20 సంవత్సరాలు పూర్తిచేసుకుని పెద్ద స్థాయిలో హైదరాబాద్, ఇతర ప్రాంతాల్లో ఉద్యోగం సంపాదించుకోవడం, ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడటం, మరి కొంతమంది ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగాలు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆనందోత్సాహాల మధ్య గడిపారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో రవి, సుజాత, శ్రీలత, సత్యం, లడ్డు, నరసయ్య, చంద్రశేఖర్, వరాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన ఇందూరు యువత

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



నిజామాబాద్ నగరంలోని దేవి దియేటర్ ప్రక్కన గల సార్వజనిక్ స్మశాన వాటికలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అనాధ శవానికి అంతక్రియలు నిర్వహించారు. గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందిన గుర్తు తెలియని ఓ అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ మరోసారి మానవత్వాన్ని చాటుకుంది. నిజామాబాద్ 1వ ఠాణా పోలీస్ సిబ్బంది అనుమతితో ఈ అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు, కోశాధికారి జయదేవ్ వ్యాస్, నరేష్ రెడ్డి, 1వ ఠాణా పోలీస్ సిబ్బంది రాజ్ గోపాల్ పాల్గొన్నారు.

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
10-05-2025


## ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చదివించాలి

### మండల విద్యాధికారి రవి కుమార్

టైమ్స్ అఫ్ వార్త-మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి




ప్రొఫెసర్ జయ శంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా నేడు చిన్నగూడూరు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చదివించాలని కోరుతూ,గ్రామంలోని ప్రజలకు ప్రభుత్వ పాఠశాలలో చదవడం వల్ల జరిగే ఉపయోగాలు,లాభాలను తెలియజేస్తూ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్న గూడూరు మండల విద్యాధికారి మరియు ప్రధానోపాధ్యాయులు ఎం రవి కుమార్ గారు, ఉపాధ్యాయులు సతీష్ రెడ్డి, వెంకట్రామనర్సయ్య, వెంకన్న,జక్కి నాగేశ్వర్, ప్రసాదు, అబ్దుల్లా, రమేష్, షమీన్ సుల్తానా, హారతి, నాగార్జున మొదలైన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, గ్రామస్తులు మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. చెన్నూర్ మండలం ఒతుకులపల్లి గ్రామానికి చెందిన మద్దూరి అఖిల తమకు సొంత ఇంటి స్థలం ఉందని ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణం సుభాష్ నగర్, ఇంక్లైన్ బస్తి లకు చెందిన కాలనీవాసులు ప్రభుత్వం తమకు కేటాయించిన భూమిని ఒక వ్యక్తి అక్రమంగా ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నాడని, ఈ విషయంపై తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాసీపేట మండలం దుబ్బగూడెం గ్రామ ప్రజలు తమ భూములు కేకే ఓపెన్ కాస్ట్ లో



పోయాయని, నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి పట్టణానికి చెందిన నాగుల కార్తీక్ తన తాతగారి పేరిట గల భూమిని వారసుడైన తన నాన్న పేరిట కాకుండా ఇతరులు అక్రమంగా తమ పేరిట మార్చుకున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి, తమకు న్యాయం చేయాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు. కోటపల్లి మండలం పారుపల్లి గ్రామానికి చెందిన నిమ్మల బాపు తాను దివ్యాంగుడిని అని, తనకు దివ్యాంగ పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం నమునూరు గ్రామానికి చెందిన సల్లూరి దుర్గయ్య తాను కొనుగోలు చేసిన భూమిని తన పేరిట మార్పిడి చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గోపుల పూర్ గ్రామానికి చెందిన నర్నేని అస్మిత తన తండ్రి పేరిట నస్పూర్ మండలం సీతారాంపల్లి శివారులో ఉన్న భూమిని ఆయన మరణించి నందున తనకు వారసత్వంగా వచ్చిందని, ఈ భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకొని, దౌర్జన్యం చేస్తున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారించి, త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలి

### పిడిఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా వ్యాప్తంగా విద్యాహక్కు చట్టం, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజు నియంత్రణ చట్టం అమలుకై చర్యలు చేపట్టాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించిన ప్రజావాణిలో పిడిఎస్యూ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించలేదని, ప్రభుత్వం మౌలిక వసతులు కల్పనకు కృషి చేయలేదని ఆరోపించారు. మరోపక్క విద్యార్థులు లేరనే సాకుతో రెండు వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేతకు ప్రభుత్వం పూనుకుంటుందన్నారు. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో యాజమాన్యాలు ముందస్తు అడ్మిషన్లు చేస్తూ, విచ్చలవిడిగా పాఠశాలలను నెలకొల్పుతూ, అధిక ఫీజులను వసూలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో విద్యాహక్కు చట్టం అమలుకు నోచుకోవడం లేదని, ఏ ఒక్క పాఠశాలల్లో సైతం చట్టం ప్రకారం పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత అడ్మిషన్లు ఇవ్వడం లేదని తెలిపారు. కనీసం విద్యాశాఖకు మంత్రిని సైతం కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. ఒకపక్క కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు నియంత్రణ కొరకు ఈ ఏడాదే ఫీజు నియంత్రణ చట్టం అమలు చేస్తామని ప్రకటించి, మరోపక్క యాజమాన్యాలు ముందుస్తు ఫీజులు వసూలు చేస్తున్నప్పటికిని ఇంకా కాలయాపన చేస్తున్న పరిస్థితి నెలకొంది అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి,మూసివేసిన బడులను తెరిపించాలని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో 25 శాతం పేద విద్యార్థులకు అడ్మిషన్లు ఇచ్చి, ఉచిత విద్య అందించాలని డిమాండ్ చేశారు. ఫీజుల నియంత్రణ చట్టం అమలుపై చర్యలు చేపట్టాలని, బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో బకాయిలు విడుదల చేసి,సీట్లను పెంచాలన్నారు. విద్యాశాఖ మంత్రిని నియమించాలని, కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలని, ఇప్పటికైనా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పిడిస్యూ జిల్లా ఉపాధ్యక్షులు పి సికిందర్, కార్తీక్ లు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికె రెవెన్యూ సదస్సులు

### తాసిల్దార్ దయానంద్ వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల పరిధిలోని గొట్టిపర్తి. వెంపటి గ్రామాలలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి నూతన చట్టాన్ని తేవడంతో గత వారం రోజుల నుండి ప్రతి గ్రామంలోనూ గ్రామ సదస్సులు రైతులతో ముఖాముఖి వారి భూములలో ఏమైనా తేడాలు ఉన్నా ఎక్కువ తక్కులు ఉన్న సరి చేయుటకు భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలోనూ గత పది సంవత్సరాల నుండి ఎంతోమంది భూములు వారి సర్వే నంబర్లు తప్పుగా ఇంకా కొంతమంది పాసుబుక్కులపై భూములు సరిగా రాయక తప్పుల తడకగా ఉండడంతో రైతులకు ఇబ్బందులు ఏర్పడి ఎన్నో తగాదాలు జరుగుతున్నాయని ప్రభుత్వాన్ని వేడుకోవడంతో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వంగా ప్రజా ప్రభుత్వంగా నూతన వరవడితో భూభారతి చట్టాన్ని తేవడం చాలా శుభదినం అన్నారు. ఎలాంటి తగాదాలు లేకుండా మీ యొక్క భూములను సరి చేయుటకు ఇరువురి వద్ద నుండి మీ భూముల పాత కాయితాలు మహనీయులు మీ భూముల పాత బయోడేటా ప్రకారం మీ భూములను కొలతలు చేయించి సర్వే చేసి సర్వేల ద్వారా అట్టి సర్వే నెంబర్లను సరిచేసి ఎవరి కాగితాల మీద ఉన్నాయో వారికి సరి చేయడం జరుగుతుందన్నారు. ఈరోజు గొట్టిపర్తి గ్రామంలో రైతుల వద్ద నుండి 80 దరఖాస్తులు రావడం జరిగిందన్నారు. వెంపటి గ్రామంలో అధిక మొత్తంలో 150 దరఖాస్తులు రావడం జరిగిందన్నారు వాటిని పరిశీలించి రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు



చేపడతామన్నారు. ఇరువురి కాయిదాలను పరిశీలించి గతంలో ఏమి తేడాలు వచ్చాయని వాటిని గ్రహించి చట్టరీత్యా చర్యలు తీసుకొని ఎవరి భూములు వారికి అందే విధంగా పట్టా పాస్ బుక్కులను ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ రైలు విఆర్వోలు పంచాయతీ సెక్రటరీలు పలు గ్రామాల రైతులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు





### తన కుమార్తెను ప్రభుత్వ పాఠశాల్లో చేర్చిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు

### విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని పట్టణంలోని ఫిల్టర్ బెడ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్య శ్రీనివాస చారి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పట్టణంలో నివాసం ఉంటున్న జిల్లాలోని గంగాపూర్ పాఠశాల ప్రభుత్వ ఉపాధ్యాయుడు రత్నం సంజీవ్, కరుణ లు తమ కుమార్తె రత్నం ఉజ్వలిత ను ప్రభుత్వ పాఠశాలలో ఐదో తరగతిలో చేర్పించారు. ఈసందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయుడు రత్నం సందీప్, కరుణ దంపతులను పాఠశాల సిబ్బంది అభినందించారు. అదేవిధంగా పట్టణంలో నివాసం ఉంటున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు, సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్, అంజలి దంపతులు వారి కుమారుడు దూలం విప్లవ్ ను ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతిలో చేర్పించారు. ఇదే వరకే పాఠశాలలో వారి కుమార్తె అద్వైత విద్యను అభ్యసిస్తుండగా, నేడు వారి కుమారుని సైతం పాఠశాలలో చేర్పించారు. ఉపాధ్యాయుడు వైద్య శ్రీనివాస చారి మాట్లాడుతూ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల విద్యను అభ్యసించే విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించడంతోపాటు ఏక రూప దుస్తులు, మధ్యాహ్న భోజనం సైతం ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. అన్ని రకాల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను ఉచితంగా అందించడం జరుగుతుందని, ప్జలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు నూతన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనగామ ఉమాదేవి, భీంపుత్ర శ్రీనివాస్ జలంపెల్లి, చింతకింది లలిత, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ దూలం అంజలి లు పాల్గొన్నారు.

## కార్మికులకు వేతనాలు సైతం చెల్లించని సులభ్ సంస్థను రద్దు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సకాలంలో సులభ్ కార్మికులకు జీతాలు సైతం ఇవ్వలేని సులభ్ ఇంటర్నేషనల్ సంస్థను తక్షణమే రద్దుచేసి, దానిని బ్లాక్ లిస్టులో పెట్టి, మరొక సంస్థకు పనులు అప్పగించి, ప్రతినెల జీతాలు ఇచ్చే సంస్థను తీసుకురావాలని ఎస్సిసిడబ్ల్యు (ఐఎఫ్టియు) బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు ఎండి జాఫర్ సోమవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. గత 30 సంవత్సరాల క్రితం సింగరేణి యాజమాన్యం కార్మికుల సౌలభ్యం కొరకు సామూహిక మరుగుదొడ్లు నిర్మించి, వాటిని నిర్వహణ సులభ్ ఇంటర్నేషనల్ సంస్థకు అప్పగించిందని, ఈ సంస్థలో పని చేస్తున్న కార్మికులకు ఇంతవరకు ఎలాంటి చట్టబద్ధ హక్కులు కల్పించడం లేదని ఆరోపించారు. కార్మికులకు సౌకర్యాలు కల్పించడంలో సింగరేణి యాజమాన్యం, సులభ్ ఇంటర్నేషనల్ సంస్థలు విఫలమయ్యారని విమర్శించారు. గత 30 సంవత్సరాలుగా సులభ కార్మికులు సులభ కాంప్లెక్స్ దగ్గర ఉండి, విధులు నిర్వహిస్తున్నారని, మరుగుదొడ్ల శుభ్రం చేయడానికి వివిధ కెమికల్స్ వాడటంతో వారికి గుండెకు, కళ్లకు, చర్మానికి సంబంధించిన వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు అనారోగ్యంతో బాధపడుతున్న సింగరేణి యాజమాన్యం కానీ, సులభ్ ఇంటర్నేషనల్ సంస్థ కానీ కార్మికులకు సింగరేణి ఆసుపత్రిలో కానీ ఈఎస్ఐ సౌకర్యం కానీ కల్పించడం లేదని విమర్శించారు. కార్మికులకు హక్కుల కల్పనలో సింగరేణి యాజమాన్యం, సులభ్ సంస్థలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తునాయన్ని విమర్శించారు. సులబ్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు గత మూడు నెలలుగా జీతాలు ఇవ్వలేదని, వేతనాలు అడిగితే స్థానిక సూపర్వైజర్లు కార్మికులను విధుల నుండి తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కార్మికులు మూడు నెలలుగా జీతాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అదేవిధంగా సులబ్ కార్మికులకు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆర్థిక విషయాలపై కార్మికులు తెలుపకుండా వారి జీతాలు నుండి కోతలు విధించడం తోపాటు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న సూపర్వైజర్లపై విచారణ జరిపి, వారిని విధుల నుండి తొలగించి, కార్మిక రావాల్సిన డబ్బులు ఇప్పించాలన్నారు. అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న సూపర్వైజర్లపై అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు. బెల్లంపల్లి, మందమర్రి, రామకృష్ణాపూర్ ప్రాంతాలలోని సులబ్ కాంప్లెక్స్ పై నిఘా ఉంచి, బినామీ పేర్లతో పనులు చేయిస్తున్న సూపర్వైజర్ లపై చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని తెలిపారు.

## జిల్లాలో రైతుల ఖాతాలలో రూ.360 కోట్ల జమ..

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలతో రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సోమవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 345 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, 321 కేంద్రాలతో 31,702 మంది రైతుల వద్ద నుండి 1,99, 383 మెట్రిక్ టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి, సంబంధిత రైతుల ఖాతాలలో 360 కోట్ల 10 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, కనీస మద్దతు ధర పొందాలని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కరీంనగర్ లోని 68 మిల్లులకు, పెద్దపల్లిలోని 110 మిల్లులకు, జిల్లాలోని 22 మిల్లులకు తరలించి, ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగంగా చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి రోజు 10 నుండి 20 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని, రైతు పండించిన ధాన్యం నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత యాసంగి 2023-24 సీజన్లో 1,55,067 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, యాసంగి 2024-25 సీజన్లో 1,99,383 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, గతంతో పోలిస్తే ఈ సీజన్లో 78 శాతం అంటే 54 వేల మెట్రిక్ టన్నుల వరిధాన్యం రైతుల నుండి కొనుగోలు కేంద్రాలతో సేకరించడం జరిగిందని తెలిపారు.

## నూతన పోలింగ్ కేంద్రాల హేతు బద్దీకరణ పకడ్బందీగా చేపట్టాలి

### రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




నూతన పోలింగ్ కేంద్రాల హేతుబద్దీకరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, నూతన పోలింగ్ కేంద్రాల హేతుబద్దీకరణ సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. నూతన బూత్ స్థాయి అధికారులకి శిక్షణ అందించాలని ,బూత్ స్థాయి అధికారులుగా ప్రభుత్వ ఉద్యోగులు, ఒప్పంద ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, ఆయా ప్రాంతాలలో పనిచేస్తున్న ఇతర శాఖల ఉద్యోగులను ఎంపిక చేయాలన్నారు. ఒక పోలింగ్ కేంద్రంలో 1200 ఓటర్లు మాత్రమే ఉండాలని, ఎక్కువగా ఉన్నట్లయితే సహాయక పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులకు జూన్ 25 నుండి గుర్తింపు కార్డులు అందించడం జరుగుతుందని తెలిపారు. నూతనంగా ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలలో బూత్ స్థాయి అధికారులను నియమించాలని, వారు స్థానికంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జూన్ 20 వరకు బూత్ స్థాయి అధికారులు, పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని, జూన్ 25 వరకు గుర్తింపు కార్డులు అందించాలని సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో పోలింగ్ కేంద్రాలు, బూత్ స్థాయి అధికారుల నియామకంపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండలాధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

మంగళవారం,
10-05-2025



## అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రి పదవి పై టీఎంఆర్పీఎస్ సంబరాలు

**జిల్లా మాదిగలము అంతా కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటాం**

**టీఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లని శివ మాదిగ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





మాదిగ సామాజిక వర్గానికి చెందిన అడ్లూరి లక్ష్మణ్ కు మంత్రి పదవి కల్పించడం పట్ల నిజామాబాద్ జిల్లా తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లని శివ మాదిగ మాట్లాడుతూ టీ ఎమ్ ఆర్ పి ఎస్ వ్యవస్థాపకుడు రాజు మాదిగ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో సంబరాలు జరుపుకుంటున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగ సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా మాదిగలము అంతా కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళలా రుణపడి ఉంటామని ఆయన తెలిపారు. అంతేకాకుండా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వానికి అండగా నిలుస్తామని చెప్పారు. గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ పోరాటానికి రేవంత్ రెడ్డి మాదిగల పక్షాన నిలబడ్డారని ఆయన అన్నారు. అంతేకాకుండా సుప్రీంకోర్టు తీర్పును వెంటనే అసెంబ్లీ సాక్షిగా దేశంలో వర్గీకరణ చేసేది మొదట తెలంగాణ రాష్ట్రమని అన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో అసెంబ్లీలో చట్టం చేయడం మాదిగల ఆకాంక్షల నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు టి. రాజ్ గగన్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. లింగం, పట్టణ అధ్యక్షుడు బండారుపల్లి మల్లేష్, నాయకులు హరీష్, ప్రకాష్, ఎం ఈ ఎఫ్ నాయకులు నాగెల్లి బాబు, కొత్తపల్లి దుర్గయ్య, రమేష్, మహిళ నాయకులు శిరీష, నిఖిత తదితరులు పాల్గొన్నారు.

## సదుపాయ ఉపకరణాల కొరకు దరఖాస్తుల స్వీకరణ

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



అర్హులైన దివ్యాంగులకు సదుపాయ ఉపకరణాలు కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ, తెలంగాణ వికలాంగుల సహాయక సమితి లచే జిల్లాలోని ప్రతి దివ్యాంగుడికి సదుపాయ ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని, జిల్లాకు 45 రెట్రోఫిట్మెంట్ స్కూటీలు, 14 బ్యాటరీ వీల్ చైర్స్, 18 మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిళ్లు, 1 బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్, 5 హైబ్రిడ్ వీల్ చైర్లు, 14 ల్యాప్ టాప్ లు (డిగ్రీ విద్యార్థులకు), 7 ల్యాప్ టాప్ లు (ఉన్నత సాంకేతిక విద్య), 22 టాబ్స్, 2 5జి స్మార్ట్ ఫోన్లు, 11 చేతి కర్రలు, 3 వీల్ చైర్లు, 1 చెవిటి మిషన్, 6 ట్రై సైకిల్లు, 6 వీల్ చైర్స్, 23 క్రచెస్, 2 చెవిటి మిషన్లు, 23 వాకింగ్ స్టిక్స్, 11 స్మార్ట్ కేన్స్, 11 ఎంసిఆర్ చెప్పల్ మంజూరయ్యాయని వివరించారు. అర్హత కలిగిన వికలాంగులు ఆన్లైన్ లో లో జూనచ 18 లోగా పూర్తి వివరాలతో జాగ్రత్తగా దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు హెల్ప్ లైన్ నెంబర్ 155326 లో సంప్రదించాలని సూచించారు. అర్హత గల దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఎస్టీలకు క్యాబినెట్‌లో సముచిత స్థానం కల్పించండి

**ఉమ్మడి జిల్లాల బంజారా సంఘం సదర్ నాయకులు రాజు నాయక్**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీలకు క్యాబినెట్లో సముచిత స్థానం కల్పించాలని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బంజారా సదర్ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు నాయక్ అన్నారు. నగరంలోని ప్రెస్ క్లబ్ లో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారా, లంబాడ ఓట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని, అదేవిధంగా ఎస్టీలకు క్యాబినెట్లో సముచిత స్థానం కల్పించలేకపోతున్నారని రాజు నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఎస్టీలకు సముచిత న్యాయం కల్పించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎస్టీలు వెన్నుదన్నుగా నిలిచారని, దీనిని దృష్టిలో పెట్టుకుని రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. అంతగా ప్రాధాన్యత లేని డిప్యూటీ స్పీకర్, ప్రభుత్వ విప్ పదవులు కాకుండా క్యాబినెట్ లో పదవులు కేటాయించి సరైన గుర్తింపు ఇవ్వాలని కోరారు. ఎప్పటినుంచో కాంగ్రెస్ పార్టీ నాయకులమేనని, ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని, కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడు అండగానే ఉన్నామని, బంజారాలకు సరైన హెూదా కల్పించి మా సామాజిక వర్గ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు నాయక్, మోహన్ నాయక్, కైలాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పదవి ఇవ్వకపోతే రాజీనామా చేస్తాం : కాంగ్రెస్ నాయకులు...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకపోతే రాజీనామా చేస్తామని బోధన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. సోమవారం బోధన్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీనామా సంతకాలతో కూడిన పత్రాన్ని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు టిపిసిసి డెలిగేట్ గంగా శంకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడు బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పార్టీకి ఎన్నో సేవలు అందించారని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలహీన పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఎన్నికల సమయంలో జిల్లాలో పర్యటించి పార్టీని బలోపేతం చేశారని అన్నారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకపోతే మూకుమ్మడిగా రాజీనామా చేస్తామన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , పార్టీ అధిష్టాన నాయకులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి



మంత్రి పదవి ఇవ్వాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాషా మొహీనుద్దీన్, నాగేశ్వరరావు, శరత్ రెడ్డి, నరేందర్ రెడ్డి, చీలా శంకర్, శరత్ రెడ్డి ,హరికాంత్ చారి,గుండెడి రాములు,చిత్రాల ప్రమోద్ కుమార్ చిన్న,నాగవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బీ.ఎల్.ఓలకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

బూత్ స్థాయి అధికారులకు (బీఎల్ఓ) గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, ఈ నెల 25వ తేదీ లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ, 1200 లకు పైగా ఓటర్లు ఉన్న చోట కొత్తగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఇదివరకు 1500 వరకు ఓటర్లు ఉంటే ఒక పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేశామని, ప్రస్తుతం 1200 లోపు ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు కొత్తగా గుర్తించిన పోలింగ్ కేంద్రాలతో కూడిన ప్రతిపాదనల జాబితాను ఈ నెల 20వ తేదీ లోపు పంపించాలని కలెక్టర్లకు సూచించారు. అదేవిధంగా అవసరమైన చోట కొత్తగా బూత్ లెవెల్ అధికారులను నియమించాలని, వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా స్థానికులై ఉండాలని, ఒకవేళ అందుబాటులో లేని పక్షంలో అంగన్వాడీ కార్యకర్తలను నియమించవచ్చని తెలిపారు. ఎస్.ఎస్.ఆర్ - 2026 ప్రక్రియ కోసం చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని, ఈ నెల 15వ తేదీ లోపు తమకు వివరాలు సమర్పించాలని సీఈఓ సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్



కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, సౌత్, నార్త్ తహసీల్దార్లు బాలరాజు, విజయ్ కాంత్ రావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది సాత్విక్, విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పెగడపల్లిలో రెవెన్యూ సదస్సు..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలం లోని పెగడపల్లి గ్రామంలో సోమవారం రైతువేదికలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు.భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ విట్టల్ తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సు లో యాభై దరఖాస్తులు రైతుల నుంచి అందినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ గంగాధర్,రెవెన్యూ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## పసుపు బోర్డు ప్రారంభోత్సవానికి అమిత్ షాకు ఆహ్వానం

**ఆహ్వాన పత్రిక అందజేసిన ఎంపీ అరవింద్, చైర్మన్ పల్లె గంగారెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నిజామాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసిన పసుపు బోర్డు ప్రారంభోత్సవానికి కేంద్ర హెూం శాఖ, సహకార శాఖ మంత్రి అమిత్ షా కు ఎంపీ అరవింద్ ధర్మపురి, జాతీయ పసుపు బోర్డ్ చైర్మన్ పల్లె గంగారెడ్డితో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి అమిత్ షా ను మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లాలో జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవానికి అధికారిక ఆహ్వానాన్ని అందించారు. కేంద్ర మంత్రి అమిత్ షా నిజామాబాద్ జిల్లాలో జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయం ప్రారంభించడానికి ఆహ్వానాన్ని స్వీకరించినట్లుగా ప్రకటించడానికి సంతోషిస్తున్నానన్నారు. దేశవ్యాప్తంగా పసుపు రైతులకు చారిత్రాత్మక మైలురాయి అని అరవింద్ తెలిపారు. ప్రారంభోత్సవ సమయంలో అమిత్ షా జీ జాతీయ పసుపు బోర్డు యొక్క అధికారిక లోగోను కూడా ఆవిష్కరిస్తారని, ఇది సాధికారత, ఆవిష్కరణ, భారతదేశం పసుపు పెరిగే సమాజానికి ప్రపంచ మార్కెట్ యాక్సెస్ కొత్త శకానికి ప్రతీకగా నిలిచిందన్నారు. రైతుల గొంతును గౌరవించడానికి, సంకల్పం, సమగ్రతతో సుదీర్ఘంగా పెండింగ్ వాగ్దానాలను నెరవేర్చడానికి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దార్శనిక నాయకత్వంలో నిజామాబాద్‌లో బోర్డు, దాని ప్రధాన కార్యాలయం ఏర్పాటు భారత ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనన్నారు. జూన్ చివరి వారంలో జరుగుతుంది. ఎంపీ అరవింద్, చైర్మన్ పల్లె గంగారెడ్డి కలిసి అమిత్ షా ను శాలువాతో సత్కరించి ఫ్లవర్ బొకే అందజేశారు.



## లేడీ కిలాడి అరెస్టు...

**మోసం చేసి ఖాతా నుండి ఏడున్నర లక్షలు డ్రా...**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



తన ఖాతా లో ఉన్న డబ్బులు బదిలీ చేస్తానని నమ్మించి నాగన్ పల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ దంపతుల బ్యాంక్ ఖాతా ఖాళీ చేసిన సోనీ ప్రత్యూష ను అరెస్ట్ చేసినట్లు బోధన్ పట్టణ సీఐ వెంకట నారాయణ తెలిపారు. తనకు తల్లి తండ్రులు లేరని తన బ్యాంక్ ఖాతాలో పది లక్షల రూపాయల ఉన్నాయని మాయమాటలు చెప్పి శ్రీనివాస్ దంపతులను నమ్మించింది.తన బ్యాంక్ ఖాతా నుంచి శ్రీనివాస్ దంపతులకు బదిలీ చేస్తానని వారి ఏటీఎం పిన్ నంబర్,సిమ్ కార్డు తీసుకుంది.వారికి తెలియకుండా శ్రీనివాస్ దంపతుల ఖాతా నుంచి 7లక్షల 50వేల నగదు మాయం కావడం తో లబోదిబోమన్నారు. ఖాతా నుంచి సొమ్ము డ్రా కావడంతో పోలీసులను ఆశ్రయించారు.ఖాతా నుంచి డబ్బు డ్రా చేసే విషయం లో సోనీ ప్రత్యూష కుసహకరించిన నరేష్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.సోనీ ప్రత్యూష నుండి 3లక్షల 80వేల రూపాయలు నగదు,రెండు ఐఫోన్ లు,ఒక ఒప్పో ఫోన్ ను స్వాధీన పరుచుకున్నట్లు సిఐ వెంకటనారాయణ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కార్యదర్శికి నివాళులు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఖమ్మం జిల్లా రామచంద్ర బంజారా గ్రామ పంచాయతీ కార్యదర్శి బానోత్ సోనాలి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల ఎడపల్లి మండల గ్రామ పంచాయతీ కార్యదర్శుల యూనియన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.బానోత్ సోనాలి సోమవారం విధులకు వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె ప్రాణాలు కోల్పోవడం పట్ల ఎడపల్లి మండల గ్రామ పంచాయతీ కార్యదర్శులు తీవ్ర ఆవేదన చెందారు.ఎడపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో బానోత్ సోనాలి చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండునిమిషాల పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా పలువురు మహిళా కార్యదర్శులు కంటతడి పెట్టారు.ఈ దుర్ఘటనపై ఎడపల్లి మండల గ్రామ పంచాయతీ కార్యదర్శుల యూనియన్ అధ్యక్షులు ఉదయభాస్కర్ మాట్లాడుతూ... సోనాలి మరణం ఆమె కుటుంబానికి తీరని లోటని అన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే మహిళా ఉద్యోగులు, యువకులు, ఇతర ఉద్యోగులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి తమ ప్రాణాలను రక్షించుకోవాలని ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు సూచించారు. సోనాలి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.



## వికలాంగుల బడి బాట సదస్సు..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని మహాలక్ష్మి కళ్యాణ మండపంలో సోమవారం స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆద్వర్యంలో సంస్థ కార్యదర్శి సిద్దయ్య అధ్యక్షతన 0–18 సం.రాల వయస్సు ఉన్న వికలాంగుల బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0–18 సం.రాల వయస్సు ఉన్న మానసిక వికలాంగులు, అంధులు ,దృష్టిలోపం గల పిల్లలు చాలా మంది బడి బయటే వున్నారని, వారిని పాఠశాలల్లో చేర్పించడానికి, వారికి కావలసిన సహాయ సహకరాలు ఉచితంగా అందించడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బోధన్ డివిజన్ లో సుమారు 100 మంది దివ్యాంగులు పేర్లు నమోదు చేసుకున్నారని వారందరికి కావలసిన సేవలను ఉచితంగా అందిస్తామన్నారు.దివ్యాంగ బాలల కు అందించే ప్రత్యేక విద్య గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమములో స్నేహ సొసైటీ అంధుల పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, ఐసీడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, స్నేహ సొసైటీ సిబ్బంది, దివ్యాంగులు, వారి తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన కేబుల్ ఆపరేటర్లు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



తెలంగాణ కేబుల్ ఆపరేటర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కేబుల్ ఆపరేటర్ల ప్రధాన సమస్య అయిన పోల్ ట్యాక్స్ అంశాన్ని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, ఖమ్మం జిల్లా కలెక్ కి వివరిస్తున్న ఆపరేటర్ల ప్రతినిధులు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
10-05-2025



# ఎమ్మెల్యే కృష్ణా రావు బోయిన్‌పల్లి డివిజన్‌లో పలు అభివృద్ధి పనుల పరిశీలన..

**చెరువు సుందరీకరణ పనుల పై అసహనం వ్యక్తం చేసిన కృష్ణా రావు**

**కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అనేక పనులు పెండింగ్లో ఉండిపోయాయి**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బోయిన్ పల్లి లోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు... ముందుగా చెరువు సుందరీకరణ పనులను పరిశీలించారు..ఈ సందర్భంగా చెరువు వద్ద అసంతృప్తిగా జరుగుతున్న పనులు పై అసహనం వ్యక్తం చేశారు.. చెరువును రెండు సంవత్సరాల క్రితమే ఎంతో సుందరీకరణగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో 17 కోట్లు నిధులు కేటాయించి పనులు మొదలుపెట్టామని.. ఇక్కడ కాలనీ వాసులు దోమలతో ఇబ్బంది పడుతున్న నేపద్యంలో గుర్రపు డెక్క నిర్మూలన, చెరువు శుద్ధి, బతుకమ్మ కుంట ఎంతో అందంగా తీర్చిదిద్దామని.. ఇంకా చెరువు సుందరీకరణ పనులు పూర్తి చేయాల్సి ఉందని ఇందుకు అధికారులకు తగిన సూచనలు చేశారు.. అలాగే చెరువు వద్ద మట్టి తెచ్చి వేయడం పై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు... వెంటనే వాహనాలు పార్కింగ్ సంబంధించి నిర్మూలన చర్యలు తీసుకోవాలని, చెరువుని ఎంతో అభివృద్ధి చేద్దామన్న ఉద్దేశంతో ముందుకు వెళ్తుంటే ఈ విధంగా అధికారులు నిర్లక్ష్యం చేయడంపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు.. అనంతరం కార్పొరేటర్ ముద్దమ్ నరసింహ యాదవ్ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన అన్ని విభాగాల అధికారులు, అసోసియేషన్ సభ్యులతో సమస్యలపై చర్చించారు.. ఇందులో కాలనీ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ వారి వారి కాలనీలో ఉన్న డ్రైనేజ్, విద్యుత్ , రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు సమస్యలపై వినతి పత్రాలు అందించి వారి సమస్యలను వివరించారు. వర్షాకాలం దృష్ట్యా కొన్ని కొన్ని కాలనీలో నీరు నిలవ ఉండడం వల్ల ఎన్నో ఇబ్బంది ఎదుర్కొంటున్నామని అలాగే డ్రైనేజ్ సమస్యలు అక్కడక్కడ ఉన్నాయని ఆర్ఆర్ నగర్, హెచ్ సి ఎల్ కాలనీ మొదలగు కాలనీ వాసులు వివరించడం జరిగింది. ఇందుకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ వారి వినతి పత్రాలు స్వీకరించి సంబంధిత అధికారులకు ఆ పత్రాలు అందించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. అలాగే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అనేక పనులు పెండింగ్లో ఉండిపోయాయని కొన్ని పనులు నిధులు కేటాయించినా కూడా ముందుకు సాగనివ్వడం లేదని, అధికారులు ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని అన్నారు.. బోయిన్ పల్లి లోని ప్రధానంగా రోడ్డు విస్తరణ పనులు కూడా ఆగిపోవడాన్ని ప్రజలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకువచ్చారు.. వెంటనే సమస్యను పరిష్కరించే విధంగా ముందుకు వెళతామని అన్ని సమస్యలు సత్వరమే పూర్తి చేస్తామని ప్రజలకు ఎప్పుడూ నేను అండగా ఉంటానని అభివృద్ధికి ఎక్కడైనా అధికారులు కానీ, ప్రభుత్వం కానీ నిర్లక్ష్యం వహిస్తే ప్రజల పక్షాన పోరాడడానికి నేనెప్పుడూ సిద్ధంగా ఉంటానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.. శాంతి భద్రతల విషయంలో పోలీసు అధికారులు కూడా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని కోరారు...ఈ కార్యక్రమంలో అన్ని విభాగా ల అధికారులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, నాయకులు కార్యకర్తలు, మహిళా నాయకులు ప్రజలు పాల్గొన్నారు...

# మహంతంలో భూభారతి సర్వేను పరిశీలించిన ఆర్డీఓ..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / నవీపేట్




నిజామాబాదు జిల్లా నవీపేట్ మండలం మహంతం గ్రామంలో జరుగుతున్న భూభారతి సర్వే పనులను ఆర్డీఓ రాజేందర్ సోమవారం పరిశీలించారు.సర్వే పురోగతిని పరిశీలించిన ఆయన డిప్యూటీ తహసీల్దార్ రంజిత్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆర్డీఓ రాజేందర్ మాట్లాడుతూ.. భూభారతి సర్వేకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో తప్పులు లేకుండా పక్కాగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించా మన్నారు. రైతులకు ఏమైనా సందేహాలు వస్తే,వెంటనే పూర్తి వివరాలను వారికి తెలియజేయాలని సూచించారు. సర్వే పనులు వేగవంతం చేసి,నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళా..


టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి /కామారెడ్డి

కామారెడ్డి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగములు కల్పించిందేంకు 11న ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు కలెక్టరేట్ లోని మొదటి అంతస్తులు గల రూమ్ నెంబర్ (121)లోని జిల్లా ఉపాధి కార్యాలయం నందు జాబు ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పనాధికారి మల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కామారెడ్డి లోని ప్రముఖ అపోలో ఫార్మసీ కంపెనీ,కామారెడ్డి=5 హైదరాబాద్=15 టోటల్= 20 ఉద్యోగాల ఎంపికకు జాబ్ మేళా నిర్వహించబడును అని ఆయన తెలిపారు. అభ్యర్థుల వయసు 18 నుండి 35 వరకు గల నిరుద్యోగ యువతీ యువకులు విద్యార్హత D/B/M- ఫార్మసీ, ఎస్ ఎస్ సి, ఇంటర్మీడియట్ & డిగ్రీ ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ జాబ్ ఇంటర్వ్యూకు హాజరయ్యేవారు బయోడేటా తో పాటు విద్యార్హత సర్టిఫికెట్లు మరియు ఆధార్ కార్డు, ఫోటోలతో హాజరుకావాలని ఆయన సూచించారు. మరింత సమాచారం కోసం 8247656356,7671974009 ఈ నెంబర్ కు సంప్రదించాలని కోరారు.

# భూ సమస్యల పరిష్కారం కొరకు నేడు గండివేట్, సీతాయిపల్లి రెవెన్యూ సదస్సు..

**తహసీల్దార్ రేణుక చౌహాన్**

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



భూ సమస్యల పరిష్కారం కొరకు గాంధారి మండలంలోని గండివేట్, సీతాయిపల్లి గ్రామాలలో మంగళవారం రోజు రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రేణుక చౌహాన్ తెలిపారు.ఈ రెండు గ్రామాల సంబందించిన ప్రజలు గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రెవెన్యూ సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. భూ సమస్యలున్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ తెలిపారు. ప్రజలందరూ మీకు ఏమైనా భూ సమస్యలున్న రైతులు,రెవెన్యూ సదస్సు అప్లికేషన్ ఫారంలో, భూ సమస్యల వివరాలను పొందుపరిచి వాటికి సంబంధించిన ఆధారాలు జిరాక్స్ పత్రాలను జత చేసి రెవెన్యూ అధికారులకు అందజేయాలని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

# కరపత్రాలను ఆవిష్కరించిన బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో సోమవారం రోజున మండల లీగల్ సర్వీస్ అథారిటీ నిర్వహణ కరపత్రాలను బాన్స్వాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుటుంబ తగాదాలు, సీనియర్ సిటిజన్, గ్రామాల్లో జరిగే ఇతర తగదాలను మండల లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా సమస్యలను పరిష్కారం చేసుకోవాలని, అనవసరంగా పోలీస్ స్టేషన్, కోర్టులు చుట్టూ తిరిగి సమయాన్ని, డబ్బును వృధాచేసుకోవద్దని, దీని ద్వారా త్వరగా మరియు ఉచితంగా న్యాయం పొందవచ్చని అన్నారు. కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ద్వారా ఉచిత సేవాలందిస్తున్నవాలంటీర్లనుఅభినందించారు.ఈ కార్యక్రమంలో కమ్మూనిటీ మీడియేషన్ వాలంటీర్ లు అయ్యలసంతోష్,పుష్పావతి,అహ్మద్ హుస్సేన్, తదితరులు, పాల్గొన్నారు.

# కార్యదర్శుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని వినతి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



తమ దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు ఎడపల్లి మండల ఎంపీవోకి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు ఆర్థిక సమస్యలు,సర్వీస్ సంబంధిత అంశాలు,ఆన్‌లైన్ హాజరు విధానంపై వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.తక్షణమే తమ సమస్యలను పరిష్కరించకుంటే జూన్ 11నుండి ఆర్థికపరమైన పనులను నిలిపివేస్తామని హెచ్చరించారు. పంచాయతీ కార్యదర్శులు తమ వినతిపత్రంలో పలు కీలక డిమాండ్లను ఉన్నతధికారుల దృష్టికి తీసుకువచ్చారు. 16 నెలలుగా గ్రామ పంచాయతీలకు పాలకవర్గాలు లేకపోయినా,ఇరు ప్రభుత్వాల నుండి నిధులు రాకపోయినా, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా ప్రజలకు చేరవేస్తూ విధులు నిర్వర్తిస్తున్నామని పంచాయతీ కార్యదర్శులు తెలిపారు. తమ సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండల కార్యదర్శులు ఉన్నారు.

# మహంతం వద్ద గేట్ మెన్ ఆత్మహత్య నిజామాబాద్ జిల్లాలో ఘటన

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / నవీపేట్



నవీపేట్ - జానకంపేట్ రైల్వే స్టేషన్ల మధ్యవిషాదం చోటుచేసుకుంది.సోమవారం ఉదయం సుమారు 4:40 గంటల ప్రాంతంలో ఎల్సిగేట్ నెం. 189/ఈ వద్ద గేట్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న విజేంద్ర కుమార్ బైర్వ (29) ఆత్మహత్య చేసుకున్నారు.నిజామాబాద్ రైల్వేస్టేషన్ మాస్టర్ హరికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం,గెట్ మెన్ విజేంద్ర కుమార్ బైర్వ తాను విధులు నిర్వహించే గేట్ రూమ్‌లోని సీలింగ్ ఫ్యాన్ హుక్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు.విజేంద్ర కుమార్ బైర్వ రాజస్థాన్‌లోని దసువా గ్రామానికి చెందిన వాడు. సమాచారం అందుకున్న వెంటనే నిజామాబాద్ రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.మృతదేహాన్ని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విజేంద్ర కుమార్ ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు..

# మొన్న తండ్రి.. నేడు కొడుకు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మొన్నతండ్రి నిన్న కొడుకు మృతి చెందారని, మాక్లూర్ ఎస్ ఐ రాజశేకర్ తెలిపారు.06 .06 2025 న మానిక్ బండార్ గ్రామానికి చెందిన ఆకుల సాయిలు,అతని కొడుకు గుళికలమందు తాగి ఆత్మహత్య చేసుకున్నఘటనలో తండ్రి మరణించిన విషయం తెలిసిందే.ఆకుల సాయిలు, కొడుకు ఆకుల సతీష్ కుటుంబ పరిస్థితి, ఆరోగ్యం బాగలేక, వారి ఇంట్లో గుళికల మందు తాగి ఆత్మహత చేసుకోగ,ఆకుల సాయిలు పెద్దకొడుకు సంతోష్, కుటుంబ సభ్యులు గమనించి, చికిత్సనిమిత్తం నిజామాబాద్ జనరల్ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఈ నెల 8 న తండ్రి సాయిలు మృతి చెందాడు. 9 సోమవారం మృతిని యొక్క చిన్న కుమారుడు సతీష్ చికిత్స పొందుతూ మరణించాడని మాక్లూర్ ఎస్ ఐ తెలిపారు . దీనితో మానిక్ బండార్ గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

# మిస్సింగ్ వ్యక్తి మృతదేహం లభ్యం..కేసు నమోదు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ శివారులో ఓనీటి కుంటలో సోమవారం ఒక మృతదేహం లభ్యమైంది.ఈ సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.వెంటనే పోలీసుల రేడియో మెసేజ్ ద్వారా అందిన సమాచారం ప్రకారం, నిజామాబాద్ పట్టణం సంతోషనగర్ కాలనీకి చెందిన దమ్మ మధు అనే వ్యక్తి కనిపించడం లేదంటూ ఐదో టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదై ఉంది.దీంతో, ఠాణాకలాన్ శివారులోలో లభ్యమైన మృతదేహాన్ని పరిశీలించడానికి దమ్మ మధు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.సంఘటనా స్థలానికి చేరుకున్న దమ్మ మధు భార్య దమ్మ రాధిక, మృతదేహాన్ని తన భర్తగా గుర్తించారు.తన భర్త దమ్మ మధు ఈనెల 7వ తేదీన పనికి వెళు తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్ళాడని,అప్పటి నుండి తిరిగి రాలేదని ఆమె పోలీసులకు తెలిపారు. దీంతో ఆమె ఐదో టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.మృతికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని ఎడపల్లి ఎస్సైవంశీ కృష్ణా రెడ్డి తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాదు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# కాలూరు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ స్థలాన్ని కాపాడాలి

**అక్రమ నిర్మాణాన్ని ఆపివేయాలని ప్రజావాణిలో వినతి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఒకటవ డివిజన్ కాలూరు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ స్థలాన్ని కాపాడాలని, అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాన్ని ఆపివేయాలని కోరుతూ పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ప్రజావాణిలో నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ పరిధిలోని కాలూరు జెడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేశారని, ఈ కబ్జాల నుంచి స్కూలు స్థలాన్ని కాపాడాలని స్కూల్ పూర్వ విద్యార్థులు, గ్రామ అభివృద్ధి కమిటీ, పి డి ఎస్ యు విద్యార్థి సంఘంగా జిల్లా అధికారులకు, ఎమ్మెల్యే కు, కలెక్టర్ కు గతంలోనే ఫిర్యాదు చేసినారని తెలిపారు. కాలూర్ గ్రామానికి చెందిన ముస్కె సంతోష్ అనే వ్యక్తి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా, జెడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ స్థలంలో ఇంటి నిర్మాణం చేపడుతున్నారని ఆరోపించారు. స్కూలుకు సంబంధించిన సుమారు 20 గజాల స్థలాన్ని అక్రమంగా కబ్జా చేస్తూ ముస్కె సంతోష్ ఇంటి నిర్మాణం చేపడుతున్నారన్నారు. ఈ విషయమై చర్యలు తీసుకోవాలని మేము ఫిర్యాదు చేస్తే, మున్సిపల్ అధికారులు స్పందించి నిర్మాణ పనులను ఆపివేశారన్నారు. కానీ నాలుగు నెలల తర్వాత తాజాగా నిన్నటి నుంచి మళ్లీ ఇంటి నిర్మాణ పనులు చేపట్టినారన్నారు. ఈ విషయమై మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేస్తే, అనుమతి ఇచ్చారని తెలిసిందన్నారు. కానీ స్కూలు స్థలం కబ్జా జరుగుతుంటే ఎలా అనుమతి ఇచ్చారని ప్రశ్నిస్తే, అధికారులను తప్పుదోవ పట్టించి అనుమతి పొందారని, వెంటనే పనులు ఆపివేయిస్తామని పనులు ఆపివేశారని తెలిపారు. ప్రభుత్వ స్కూలు స్థలాన్ని కబ్జాకు వదిలి, నిర్మించిన ప్రహరీని చూయించి, స్కూలు స్థలాన్ని తన స్థలంగా చూయించి ముస్కె సంతోష్ అనుమతి పొందాడనీ స్పష్టమవుతున్నదని తెలిపారు. తక్షణమే ఇంటి నిర్మాణా అనుమతిని రద్దు చేయాలని, ఈ అక్రమ నిర్మాణాన్ని ఆపి వేయించి, ప్రభుత్వ స్కూల్ స్థలా న్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నసీర్, సంతోష్, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



హైదరాబాద్‌లో నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన వాకిటి శ్రీహరి ముదిరాజ్ ని సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఆగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మెన్ శ్రీ కాసుల బాల్ రాజ్. ఆగ్రో ఎండి రాములు, జనరల్ మేనేజర్ యూనుస్, తదితరులున్నారు.

# ఆనీవా ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మెరిట్ స్కాలర్షిప్‌ల పురస్కారం

**ముఖ్య అతిధులుగా మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు, ఉపకులపతి డా. టి. కిషన్ కుమార్ రెడ్డి..**

**విద్యార్థులను ప్రొత్సహిస్తున్న అనీవా సంస్థ కు అభినందనలు...**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జేఎన్‌టియూ) హైదరాబాద్, జగిత్యాల, పాలేరు, రాజన్న సిరిసిల్ల, మంథని ప్రాంతాలలోని కళాశాలల ఇంజినీరింగ్ విద్యార్థులకు అనీవా ఇంజనీరింగ్ సర్వీసెస్ ప్రయివేట్. లిమిటెడ్, హైదరాబాద్ సంస్థ, తమ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్) కార్యక్రమంలో భాగంగా మెరిట్ స్కాలర్షిప్ లను అందజేసింది.ఈ కార్యక్రమంలో మొత్తం 43 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 15,000/- విలువైన చెక్కులను అందజేశారు. విభాగాల వారీగా జేఎన్ టి యూ హైదరాబాద్ - 14 మంది, జేఎన్ టి యూ పాలేరు - 10 మంది, రాజన్న సిరిసిల్ల - 8 మంది, మంథని - 9 మంది జగిత్యాల 2 మంది,విద్యార్థుల కు, ఈ పురస్కారం లభించింది. ఈ కార్యక్రమంలో అనీవా సంస్థ డైరెక్టర్, కమర్షియల్ సపోర్టర్ మహమ్మద్ హాబిబుల్లా మాట్లాడుతూ, "ఇంజినీరింగ్ విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని ఆర్థికంగా ప్రోత్సహించాలనే సంకల్పంతో మా సంస్థ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది," అన్నారు. ఆయన తెలిపిన ప్రకారం, సంస్థ అబుదాబిలో ఉన్న, జె ఎన్ టి యూ క్యాంపస్‌లకు తమ కృషి ద్వారా మద్దతు అందిస్తోంది. ముఖ్య అతిథులుగా మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు (సాంకేతిక, ఎలక్ట్రానిక్స్, పరిశ్రమ, వాణిజ్య శాఖ),జేఎన్టీయూ ఉపకులపతి డా. టి.కిషన్ కుమార్ రెడ్డి,హైదరాబాద్ యూనివర్సిటీ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. జి.వి. నరసింహారెడ్డి, రాజన్న సిరిసిల్ల ప్రాంతీయ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ "జిపిఏ 8కి పైగా సాధించిన విద్యార్థులను అభినందిస్తున్నాను. మీరు ఈ స్కాలర్షిప్‌కు అర్హులవడం మీ ప్రతిభకు గుర్తింపుగా చూడాలి. రాష్ట్ర ప్రభుత్వం టెక్నికల్ విద్యను గ్రామీణ ప్రాంతాల్లోనూ అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తోంది," అని పేర్కొన్నారు.అలాగే, టి సి ఎస్ అయాన్ సంస్థతో కలిసి మంథనిలో ప్రారంభించిన శిక్షణ కార్యక్రమాన్ని మంత్రి ప్రశంసించారు. ఈ మోడల్‌ను ఇతర జేఎన్టీయూ కళాశాలల్లో కూడా అమలు చేయనున్నట్లు తెలిపారు. జేఎన్ టి యూ ఉపకులపతి డా. టి. కిషన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ "సంస్థలు తమ ఆదాయంలో కొంత సమాజ హితానికి వినియోగించడం అభినందనీయం. ఈ ప్రయత్నాల వల్ల విద్యార్థులకు మద్దతుతో పాటు సంస్థలకు కూడా మంచిపేరు, అభివృద్ధి లభిస్తుంది. అనీవా సంస్థకు మా విశ్వవిద్యాలయం తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. హైదరాబాద్ యూనివర్సిటీ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. వెంకట నరసింహా రెడ్డి మాట్లాడుతూ "ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో మరింత ఉత్తమతకు ప్రేరణ కలిగిస్తాయి. మా కళాశాల తరఫున అనీవా సంస్థకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో అనీవా సంస్థ నుండి మార్కెటింగ్ అడిషనల్ మేనేజర్ సుధీర్ కమ్మదేని , విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



since: 2007

# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దిన పత్రిక

www.timesofvartha.com

జనరల్ న్యూస్

GENERAL NEWS


మంగళవారం, 10-05-2025

6


# ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణాలను పూర్తి చేయాలి

**రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క.. జూన్ 12న పండగ వాతావరణంలో పాఠశాలల పునఃప్రారంభం**

**సీ.ఎస్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష**





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

మహిళా సమాఖ్య కార్యకలాపాల నిర్వహణ కోసం ఆయా జిల్లాలలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి, నవంబర్ నెల లోపు పూర్తి చేసేలా చొరవ చూపాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) సూచించారు. సోమవారం హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుతో కలిసి మంత్రి సీతక్క, బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ., పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లను సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు మహిళా శక్తి భవనాల నిర్మాణ పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టి ఇచ్చే బాధ్యతలను మహిళా సంఘాలు సమర్ధవంతంగా నిర్వహించాయని, ఇప్పటికే 90 శాతం వరకు 12 లక్షల 83 వేల పైచిలుకు యూనిఫామ్ ల స్టిచ్చింగ్ పూర్తయ్యిందని అభినందించారు. మిగతా పది శాతం పనులను కూడా వేగంగా జరిపించాలని, విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యే నాటికి ప్రతి విద్యార్థికి ఏకరూప దుస్తులు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జూన్ 12న పాఠశాలల పునః ప్రారంభోత్సవం పండుగ వాతావరణంలో జరగాలని, ప్రజాప్రతినిధులను సమన్వయము చేసుకుని విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి సూచించారు. పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, పరిసరాలను పరిశుభ్రం చేయించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, విష సర్పాలు, క్రిమి కీటకాలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. అదేవిధంగా అంగన్వాడీలను బలోపేతం చేయాలని, అవసాన దశలో ఉన్న సెంటర్లను తక్షణమే వేరొక చోటికి మార్చాలని ఆదేశించారు. అన్ని అంగన్వాడీలలో మౌలిక వసతులు కల్పించాలని, రాష్ట్రంలో త్వరలో 1000 అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించనున్నామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని, ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు వల్ల అనేక కుటుంబాలు బాగు పడతాయని మంత్రి సూచించారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీ అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలుకు చర్యలు తీసుకుంటున్నామని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో మహిళలకు అవగాహన కల్పిస్తూ నూతన మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలని, పేదరికం అధికంగా ఉండే ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ మహిళా గ్రూపుల వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేస్తూ వారిని స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా చేర్పించాలని అన్నారు. మహిళలు వ్యాపారాల నిర్వహణ కోసం ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అధిక వడ్డీల వల్ల ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి తలెత్తకుండా మహిళా సంఘాలలో వారిని విరివిగా చేర్పిస్తూ మహిళా సాధికారత సాధన లక్ష్యానికి చొరవ చూపాలన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ గాంధీ జయంతి నాటికి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సబ్ స్టేషన్ పరిధిలో 8 ఎకరాల అనువైన భూమి పది రోజుల్లో గుర్తించాలని గడువు విధించారు.

### 100 శాతం పిల్లలు బడులలో నమోదు కల్గి ఉండాలి.. ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ.., 100 శాతం పిల్లలు బడులలో నమోదు కల్గి ఉండాలని అన్నారు. బడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని ఆదేశించారు. వేసవి సెలవులలో జిల్లా కలెక్టర్ల సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు లక్షా 12 వేల మంది ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు నూతన బోధన పద్ధతులపై విజయవంతంగా శిక్షణ అందించామని అన్నారు. పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పిల్లలకు పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. బడి బాట కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు, ఏ.ఐ టూల్స్ ద్వారా అందిస్తున్న ప్రాథమిక విద్య, డిజిటల్ తరగతులు, పాఠశాలల్లో వచ్చిన మార్పులను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల సంఖ్య గణనీయంగా పెరిగేలా చూడాలన్నారు. ప్రభుత్వ బడులను క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ, పనితీరు మెరుగుపడేలా, నాణ్యమైన విద్యా బోధన జరిగేలా కృషి చేయాలని కలెక్టర్లకు హితవు పలికారు. ప్రభుత్వ పాఠశాలల ఏకరూప దుస్తులు కుట్టిన మహిళలందరికి కుట్టు కూలీ 75 రూపాయల చొప్పున ప్రభుత్వం విడుదల చేసిందని, ఈ నిధులను సంబంధిత మహిళలకు త్వరగా చేరేలా చూడాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బీ, డీపీఓ శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్, ఏపీడీ రవీందర్, ఐకెపి డీపీఎం సాయిలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# లాస్ వెగాస్ స్ట్రిప్‌లో కాల్పులు..ఇద్దరు మృతి



బెల్లాజియో రిసార్ట్ అండ్ క్యాసినోలోని ల్యాండ్‌మార్క్ ఫౌంటెన్‌కు సమీపంలోని లాస్ వెగాస్ స్ట్రిప్‌లో ఇద్దరు వ్యక్తుల తుపాకీ కాల్పుల మరణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆదివారం రాత్రి పెట్రోలింగ్‌లో ఉన్న అధికారులకు కాల్పుల శబ్దం వినిపించిందని, ఆపై దక్షిణ లాస్ వెగాస్ బౌలేవార్డ్‌లో ఇద్దరు వ్యక్తులు తుపాకీ గాయాలతో కనిపించారని లాస్ వెగాస్ మెట్రోపాలిటన్ పోలీసులు తమ ప్రకటనలో తెలిపారు. ఇద్దరూ ఘటనా స్థలంలోనే మరణించినట్లు ప్రకటించారు. కాల్పుల సంఘటనను 'చెదురుమదురు ఘటన' అని పోలీసులు అభివర్ణించారు, అనుమానితుడిని గుర్తించినట్లు తెలిపారు. 'నిందితుడు, బాధితులు ఒకరికొకరు బాగా తెలుసునని, కాల్పులకు ముందు వారు సోషల్ మీడియా ద్వారా ఘర్షణ పడ్డారని భావిస్తున్నాం' అని పోలీసులు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

# 17వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల గృహ నిర్మాణానికి భూమి పూజ..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ఇందిరమ్మ ఇండ్ల గృహ నిర్మాణంలో భాగంగా సోమవారం 17 వార్డ్ లో ఇంటి నిర్మాణ కొరకు ముగ్గు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ అఫ్రోజ్ , మాజీ కౌన్సిలర్ భర్త రఫీ , వార్డ్ ఆఫీసర్ రాజయ్య, మంగలి ప్రసాద్ తోపాటు మున్సిపల్ సిబ్బంది, లబ్ధిదారులు, కాలనీవాసులు, తదితరులు, పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సు నిర్వహించిన తహసిల్దార్ మహబూబ్ అలీ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

భూ సమస్య ఉన్న రైతులు భూభారతి ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని చిన్నగూడూరు తహసిల్దార్ మహబూబ్ అలీ అన్నారు.సోమవారం చిన్నగూడూరు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ప్రజల నుంచి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం ప్రవేశపెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం లో భాగంగా గ్రామస్థాయిలో రెవెన్యూ కు సంబంధించి భూ సమస్యలను పరిష్కరించేందుకు ఈ సదస్సును నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్, ఆర్ఐ, రెవెన్యూ సిబ్బంది,గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని మహిళా ఆత్మహత్య..!






మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

మతిస్థిమితం లేకుండా వివరిస్తున్న ఓ మహిళ ఆకేరువాగులో ఆత్మహత్య కు పాల్పడిన సంఘటన చిన్నగూడూరు మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపి న వివరాల ప్రకారం మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామానికి చెందిన రచ్చ పద్మ(45) కుటుంబంతో సహా హైదరాబాదులో స్థిరపడ్డారు.ఆమెకు కూతురు, కుమారుడు ఉన్నారు. వారికి వివాహం అయినది. గత సంవత్సర కాలంగా మతి తినటం లేకుండా ఉండటంతో చిన్న గూడూరు లోని తమ తల్లి గారైన మాటేడి చంద్రమౌళి లచ్చుమ్మ ఇంట్లో నివాసం ఉంటూ సోమవారం ఉదయం నుంచి కనపడక పోవడటంతో ఆమె ఎక్కడికి వెళ్లిందనే కోణంలో భర్త ధర్మేష్ వెతుకుతున్న క్రమంలో ఆకేరులో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన స్థానికులు కాపాడేందుకు ప్రయత్నించినప్పటికీ అప్పటికే మృతి చెందింది. స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు. భర్త ధర్మేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# బాన్సువాడ ఆక్స్ఫర్డ్ పాఠశాలలో అనాధలకు, అత్యంత నిరుపేదలకు, ఉచిత విద్యా బోధన..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణానికి చెందిన నిరుపేద అనాధ పిల్లలకు ఉచితంగా విద్యను అందించడానికి ఆక్స్ఫర్డ్ స్కూల్ సిద్ధంగా ఉంది. ఎల్కేజీ నుండి ఏడో తరగతి వరకు ఉచిత విద్య అందించబడును. ఎవరైనా ఉంటే 944 00 95566 నంబర్ కు సమాచారం అందించాలని వారు కోరారు అనాధ పిల్లలు లేకపోతే ఆ నిరుపేద కుటుంబ పెద్దాయన తండ్రి లేని పిల్లలకు సైతం ఈ అవకాశం ఇవ్వడం జరుగుతుందని, స్వయంగా పరిస్థితిని చూసి ఉచిత విద్య ఎంపిక చేస్తామని ఆక్స్ఫర్డ్ పాఠశాల కరస్పాండెంట్ పంతులు లావణ్య నరేష్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత, కలిగిన నిరుపేదలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# వెంకటేష్ గౌడ్‌ను కలసిన జయశంకర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు..

**అధ్యక్షుడిగా భారీ మెజార్టీతో గెలుపొందిన మహేష్‌ను అభినందించిన వెంకటేష్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



124 అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని జయశంకర్ కాలనీలో జరిగిన కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షుడిగా భారీ మెజార్టీతో గెలుపొందిన మహేష్ కాలనీ వాసులతో కలిసి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మహేష్ ని శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేయడం జరిగింది. అలాగే కార్పొరేటర్ మాట్లాడుతూ, జయ శంకర్ కాలనీలో త్రాగు నీరు, డ్రైనేజీ, రోడ్లు వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందించామన్నారు. ఇంకా ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కొత్తగా నియమితులైన కమిటీ సభ్యులు కాలనీ ప్రజలం దరికీ అన్నివిధాల సహకారాన్ని అందిస్తూ, కాలనీ అభివృద్ధికి తోర్పడాలని అన్నారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు చిన్నారులను మింగిన నీటి గుంత

ఇటీవల కురుస్తున్న వర్షాలు.. మృగశిరా కార్తె ఆగమనం.. ఏరువాక ప్రారంభంతో విత్తన సేద్యంతో తరించిపోతున్న ఆ కుటుంబాన్ని విధి మరోలా వెక్కిరించింది. అప్పటివరకు అల్లారు ముద్దుగా ఆడుకుంటున్న తమ ఇంటి దీపాలను నీటి గుంత రూపంలో బలితీసుకుంది. అమ్మానాన్న అంటూ ఆప్యాయంగా పిలుస్తూ తలలో నాలికలా మెలిగే ఇద్దరు చిన్నారులు.. ఇక రారని తెలిసిన ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ విషాదకర సంఘటన నాగర్ కర్నూల్ జిల్లా, అచ్చంపేట మండలం, బొమ్మన్‌పల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం.. గ్రామానికి చెందిన కుంభం ధరణి, సుధాకర్ యాదవ్ దంపతులకు అశ్విత్ కుమార్ (8), చేతన్ (6) కుమారులు. కూలీ, వ్యవసాయ పనులతో వచ్చే ఆదాయంతో జీవితాన్ని నెట్టుకొస్తున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలు.. మృగశిర కార్తె ఆగమనంతో వ్యవసాయ పొలాన్ని సాగు చేసేందుకు దంపతులు సిద్ధమయ్యారు. అందులో భాగంగా సోమవారం దంపతులు.. తమ ఇద్దరు కుమారులతో పాటు పొలానికి వెళ్లారు. అక్కడ ఆ దంపతులు పత్తి విత్తనాలు నాటే పనిలో నిమగ్నమయ్యారు.

# బాన్సువాడ మున్సిపల్ 2వార్డ్‌లో ఇందిరమ్మ ఇళ్ల గృహం నిర్మాణానికి భూమి పూజ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డ్ లో గల బీడీ వర్కర్స్ కాలనీలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల గృహ నిర్మాణం కొరకు ముగ్గు పోసి భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక నాయకుడు ఉప్పరి లింగం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ శాసనసభ్యులు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, మాజీ ఎం డి సి సి బి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డిల ప్రత్యేక చొరవతో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఎలాంటి పైరవీలకు, ఒత్తిడిలకు, లొంగకుండా స్థానిక నాయకులు, సంబంధిత అధికారుల ప్రత్యేక పర్యవేక్షణలో అసలు, సిసలైన అర్హులను గుర్తించి, ఇందిరమ్మ ఇళ్ళను కేటాయించడం జరిగిందని అన్న తెలిపారు. ఈ సదా అవకాశాన్ని లబ్ధిదారులు చదివినయోగం చేసుకొని సొంత ఇంటి కలలు నెరవేర్చుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# బాన్సువాడ డిఎస్పిని సన్మానించిన మైనార్టీ నాయకులు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు బాన్సువాడ పట్టణ ము, నియోజక వర్గం లో ముస్లిం మైనార్టీ సోదరులు బక్రీద్ పండుగ ను శాంతి యుతంగా సామరస్యంగా జరుపుకోవడానికి సహకరించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్,కి ఎస్.పి. రాజేష్ చంద్ర కి, బాన్సువాడ డి ఎస్పీ. విఠల్ రెడ్డి కి,రూరల్ సిఐ రాజేష్ , పట్టణ సీఐ అశోక్ లను షాది ఖానా చైర్మన్ అబ్దుల్ వహాబ్ ఆధ్వర్యంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి, శాలువా తో ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలిపిన బాన్సువాడ పట్టణముస్లింమైనార్టీనాయకులు.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ ఇలియాస్ అలీ, మొహమ్మద్ అజీమ్, షేక్ కలిం, రవూఫ్, తదితరులు, పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
10-05-2025
7

# 'పారిశుద్ధ్యం' పడకేసింది..

**మినీ చెత్త డంపింగ్ యార్డ్‌ని తలపిస్తున్న జయశంకర్ కాలనీ, ఎన్టీఆర్ నగర్..**

**దోమలు, ఈగలు విజృంభిస్తుండడంతో వ్యాధులు ప్రబలుతాయని భయాందోళన చెందుతున్న ప్రజలు.**

**స్థానిక కార్పొరేటర్, జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం..**





టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ జయశంకర్ కాలనీ,ఎన్టీఆర్ నగర్ పరిధిలోని ప్రజలను పారిశుద్ధ్య సమస్య వెంటాడుతోంది. భరించలేని దుర్వాసనతో మురికి కూపంలా తయారైంది.దోమలు దండయాత్రతో జనం అవస్థలు పడుతున్నా అధికారులకు చీమ కుట్టినట్లు అయినా లేదని స్థానికులు మండిపడుతున్నారు.ఈ ప్రాంతంలోని వ్యర్థాలను పారిశుద్ధ్య అధికారులు ఇంతవరకు తొలగించలేదు.దీంతో వర్షం పడినప్పుడల్లా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు వాపోతున్నారు. ఎన్టీఆర్ నగర్ కాలనీ మజీద్,బెతెల్ గాస్పల్ చర్చ్ దగ్గర బ్లాక్ నెంబర్ 136,143,144,145 వీటి మధ్య ఖాళీ స్థలం పరిసర ప్రాంతాల్లో ఎక్కడ చూసినా చెత్తా చెదారంతో నిండిపోయాయి.జిహెచ్ఎంసి అధికారులు చెత్త కుండీలు ఏర్పాటు చేయకపోవడంతో ఇక్కడ ఖాళీ స్థలంలోనే చెత్త వేస్తున్నారు.దీంతో ఈ ప్రాంతం మినీ చెత్త డంపింగ్ యార్డ్‌ని తలపిస్తోంది.పారిశుద్ధ్య నిర్వహణ లోపంతో కాలనీల్లోని డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారింది. రాత్రి అయితే చాలు దోమల బెడదతో కాలనీవాసులు హడలిపోతున్నారు. చిన్నపిల్లలు,పెద్దవాళ్లు కూడా అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు.వీధుల్లోని చెత్తను శుభ్రం చేసే సిబ్బందే కరవయ్యారు.ఎన్టీఆర్ నగర్ మజీద్,బెతెల్ గాస్పల్ చర్చ్ దగ్గర అలాగే బ్లాక్ నెంబర్ 136,143,144,145 మధ్యలోని చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసినా అర్జీలు పెట్టుకున్నా ఫలితం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇక రాత్రి అయితే చాలు దోమల బెడదతో కాలనీవాసులు హడలిపోతున్నారు.దీనికితోడు కుక్కలు, పందులు, గేదెలు చెత్తను చిందరవందర చేసేస్తుండడందో పరిసర ప్రాంతాల్లో తీవ్ర దుర్గంధం రాజ్యమేలుతోంది.దీనికి తోడు దోమలు,ఈగలు విజృంభిస్తుండడంతో అంటువ్యాధులు,జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు భయాందోళన చెందుతున్నారు.రహదారుల పైకి చెత్తాచెదారం చేరడంతో ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు,పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు.కాగా కొంతమంది నివాసితులు తమ ఇళ్లలోని చెత్తను ఖాళీ స్థలం ఉన్న బ్లాక్ మధ్యలో వేసేస్తుండడంతో అవి వ్యర్థాలతో పేరుకుపోతున్నాయి.జిహెచ్ఎంసి అధికారులు పర్మినెంట్ పారిశుధ్య కార్మికులతో చెత్త లేకుండా శుభ్రం చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఈ సమస్య పరిష్కారం కాకపోగా మరింత జఠిలమవుతోందని జయశంకర్ కాలనీ,ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసులు వాపోతున్నారు.జిహెచ్ఎంసి అధికారులు ప్రజల గోడును ఆలకించి,చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఇక్కడి స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు.

## నాగారం మండలం

## బిజెపి నూతన కార్యవర్గం ఏర్పాటు



టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం

నాగారం మండలంలో నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించబడింది. నాగారం మండల పార్టీ అధ్యక్షుడు కుంభం కర్ణాకర్ ఆధ్వర్యంలో నియమించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ మాజీ అధ్యక్షుడు చిరంజీవి మండల కన్వీనర్ ఎల్లచారి.హాజరై, నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతం బూత్ స్థాయి కార్యాచరణ, యువతలో చైతన్యం నింపే విదంగా దిశా నిర్దేశం చేశారుసీనియర్ నాయకులు, కార్యకర్తలతో సమన్వయము చేసుకుంటూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గం భవిష్యత్తులో పార్టీ లక్ష్య సాధనకు అంకితభావంతో పనిచేయాలని ఈ సందర్భంగా కోరారు.అదేవిదంగా నూతన కార్యవర్గానికి శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వైస్ ప్రెసిడెంట్లు బొబ్బలి కిరణ్ నర్సింగ్ వెంకన్న, బి సురేష్, ప్రధాన కార్యద ర్శులు సీనియర్ నాయకులు పడమటింటి గిరి ప్రసాద్, వీరభద్రం, మంగ పండ్ల కొమరవెల్లి , కార్యదర్శి నోముల యాకు, పేరాల చింటూ, కోశాధికారి నీలం లింగయ్య, వంగూరి మహేష్, భాష బోయిన యాదగిరి, బట్టు సోమేశ్, గణేష్, వంగూరి వీరేష్, శంకర్ తదితరులున్నారు.

## ప్రభాకర్‌రావు మామూలోడు కాదు

దుస్థితిని కల్పించారన్నారు. ఎవరి ఆదేశం మేరకు ఆయన ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాలన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేశాక వాటిని ఏం చేశారు? ట్యాపింగ్ ఆడియోలను ఎవరికి పంపారు. ఆ ఆడియోలను అడ్డుపెట్టుకుని ఎవరెవరిని బెదిరించారు? కోర్టు నిబంధనలకు లోబడే ప్రభాకర్ రావుపై సీరియస్‌గా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోందని, 18 నెలల పాలనలో ఏ ఒక్క అవినీతి కేసులో విచారణ కూడా ముందుకు సాగలేదన్నారు.

## కేరళ తీరానికి అతి పెద్ద నౌక




ప్రపంచంలోనే అతి పెద్ద సరుకు రవాణా నౌక, భారతదేశ ప్రతిష్టాత్మక ఎంఎస్‌సి ఇరినా సోమవారం కేరళ తీరంలోని విజింజం అంతర్జాతీయ రేవుకు చేరుకుంది. సరకుల రవాణా సమర్థతలో ఇది ఇతర నౌకల కన్నా చాలా ముందుంది. తెల్లవారుజామున ఈ కంటైనర్ షిప్ ఇక్కడికి చేరిన విషయాన్ని రేవు అధికారులు మీడియాకు తెలిపారు. ఈ కంటైనర్ షిప్ వెడల్పు 399. 9 మీటర్లు. కాగా వెడల్పు 61.3 మీటర్లు. ఈ విధంగా ఇది అంతర్జాతీయ ప్రామాణిక స్థాయి ఫుట్‌బాల్ మైదానం కంటే మించి ఉంటుంది. ఒక్కరోజు ఈ షిప్ ఇక్కడి రేవులో ఉంటుంది. ఇది ఇక్కడికి చేరుకోగానే పోర్టు అధికారులు, సిబ్బంది సాంప్రదాయక జల అభివాదాల ఘట్టం చేపట్టారు. ఎంఎస్‌సి ఇర్నాను ప్రధాని మోడీ మే 2వ తేదీన లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ భారీ స్థాయి నౌక వాహక సామర్థం 24, 346 టిఇయూలు ఉంటుంది. సముద్ర జలాల ద్వారా సాగే అంతర్జాతీయ వ్యాపారంలో భారతదేశ కీలక పాత్రకు ఈ భారీ నౌక ప్రతీకగా నిలిచింది. కేరళ తీరానికి ఈ భారీ నౌక రావడం రాష్ట్రానికి చారిత్రక క్షణం అని ముఖ్యమంత్రి పినరయి విజయన్ స్పందించారు. ఈ నౌకకు కేరళ సాదర స్వాగతం పలుకుతోందన్నారు.

## త్వరలో 'బాల భరోసా'

"మొదటి పేజీ తరువాయి"

స్కూల్ యూనిఫాంలు కుట్టించడం, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. అందులో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి కార్యదర్శి లోకేశ్‌కుమార్, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, పీఆర్‌ఆర్‌డీ డైరెక్టర్ సృజన, మహిళా శిశుసంక్షేమ శాఖ డైరెక్టర్ క్రాంతి వెస్లీ, వికలాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ పర్సన్ సాధికార శాఖ డైరెక్టర్ శైలజ, ఇతర అధికారులు పాల్గొన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 సాకారంలో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంతో కలెక్టర్లు పనిచేయాలని ఆదేశించారు. మహిళా సంఘాలతో సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయించేలా కృషి చేయాలనీ, వాటికి అవసరమైన స్థలాలను తక్షణమే గుర్తించాలని సూచించారు. అక్టోబర్ 2న సోలార్ ప్లాంట్లు ప్రారంభించే లక్ష్యంతో కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కంపెనీలతో సమన్వయం చేసుకుని సోలార్ ప్లాంట్ల పనులను ప్రారంభించాలని సూచించారు. 22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణ పనులను నవంబర్ లోపు పూర్తి చేయాలని నొక్కిచెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు బాగుంటేనే పేద పిల్లలకు ఉపయోగమనీ, వాటిమీద ఫోకస్ పెట్టాలని సూచించారు. 90 శాతం యూనిఫాం కుట్టుపనులు పూర్తయ్యాయని చెప్పారు. బుధవారం నుంచి అంగన్‌వాడీ కేంద్రాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కలెక్టర్లంతా వాటి నిర్వహణ ఎలా ఉందో చెక్ చేయాలని సూచించారు. అంగన్‌వాడీలను ప్రయివేటు ప్లే స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దాలన్నారు. కొత్తగా నిర్మించబోయే 1000 అంగన్‌వాడీ కేంద్రాలకు స్థలాలను సేకరించాలన్నారు. అర్హులైన ప్రతి మహిళా ఎస్‌హెచ్‌జీలో ఉండేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వికలాంగుల ధ్రువీకరణ పత్రాల కోసం 38 ఆస్పత్రుల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మాట్లాడుతూ%%ఇందిరా మహిళా శక్తి పాలసీ అత్యంత కీలకమైనదని నొక్కి చెప్పారు. 18 ఏండ్లు నిండిన ప్రతి మహిళా సంఘంలో సభ్యురాలిగా ఉండేలా చూడాలన్నారు. ఓటర్ లిస్టు తీసుకుని నూతన సభ్యులను గుర్తించాలని సూచించారు. పట్టణ మహిళలు, వికలాంగు లు, వయోధికులతో ప్రత్యేక మహిళా స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేసేలా కలెక్టర్లు చొరవ చూపాలని ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి పథకంపై సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

## ఫోన్ ట్యాపింగ్‌తో నాకేం సంబంధం?

"మొదటి పేజీ తరువాయి"

వెంటనే విదేశాలకు ఎందుకు వెళ్లా రు?, హార్డ్‌డిస్క్‌లను ఎవరు ధ్వంసం చేశారు?, మీ ఆదేశాలతోనే ప్రణీత్‌రావు హార్డ్‌డిస్క్‌లను ధ్వంసం చేశారా?, స్పెషల్ ఆపరేషన్ టీంను ఎవరి ఆదేశాల మేరకు ఏర్పాటు చేశారు? అని సిట్ బృందం ప్రభాకర్‌రావుపై ప్రశ్నల వర్షం కురిపించినట్టు తెలిసింది. హార్డ్‌డిస్క్‌ల ధ్వంసం వెనుక కుట్ర స్పష్టంగా కనిపిస్తోందని, శ్రవణ్ రావు ప్రైవేట్ వ్యక్తి అతనికి ఎస్ఐబితో సంబంధాలేమిటి..? మీరు (ప్రభాకర్‌రావు), ప్రణీత్ రావ్, శ్రవణ్ రావు ముగ్గురూ తరచుగా ఎందుకు భేటీ అయ్యేవారు..? అని సిట్ ప్రశ్నించినప్పటికీ ప్రభాకర్‌రావు సరైన సమాధానం ఇవ్వకుండా దాటవేసే ప్రయత్నం చేసినట్టు తెలుస్తోంది.

# బోధన్ రాజకీయాల్లో కుదుపు..

**సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి దక్కకపోవడంతో నిరసనలు,రాజీనామాలు...**

**బోధన్ బంద్ పిలుపు రద్దు,కీలక రాజీనామాలు**

**పార్టీ అధిష్టానంపై ఒత్తిడి....**


టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి దక్కకపోవడంతో బోధన్ నియోజకవర్గంలో రాజీనామాల పర్వం కొనసాగుతోంది. ఈ పరిణామం స్థానిక రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మంత్రి పదవి దక్కకపోవడంతో నిరసనలు, రాజీనామాలు తెలంగాణ రాష్ట్రంలో జరిగిన కొత్త మంత్రివర్గ విస్తరణలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి లభించకపోవడం ఆయన అనుచరులు, నియోజకవర్గ ప్రజలలో తీవ్ర అసంతృప్తిని రాజేసింది. సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఖాయమని గత కొంతకాలంగా అందరూ భావించారు.అయితే, ఊహించని పరిణామంతో నియోజకవర్గం నుంచి పలువురు నాయకులు,కార్యకర్తలు నిరసనగా తమ పదవులకు రాజీనామాలు సమర్పిస్తున్నారు.ఈ రాజీనామాలను పార్టీ అధిష్టానంపై ఒత్తిడి పెంచే ప్రయత్నంగా చూస్తున్నారు. సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వనందుకు నిరసనగా,ఆయనకు మద్దతుగా ఈ రాజీనామాలు కొనసాగుతున్నాయి.నియోజక వర్గంలోని వివిధ మండలాల నుండి, గ్రామస్థాయి నుండి పార్టీ పదవుల్లో ఉన్నవారు రాజీనామాలు చేస్తున్నట్లు సమాచారం.

**బోధన్ రాజకీయాల్లో కుదుపు...**

ఈ రాజీనామాల పర్వం బోధన్ నియోజకవర్గ రాజకీయాల్లో అలజడి సృష్టించింది. సుదర్శన్ రెడ్డికి నియోజకవర్గంలో బలమైన పట్టు, విస్తృత ప్రజా మద్దతు ఉండటమే ఈ నిరసనలకు ప్రధాన కారణం. గత ఎన్నికల్లో ఆయన గెలుపులో కీలక పాత్ర పోషించిన కార్యకర్తలు,నాయకులు ఆయనకు మంత్రి పదవి దక్కకపోవడాన్ని అవమానంగా భావిస్తున్నారు.





**బోధన్ బంద్ పిలుపు రద్దు, కీలక రాజీనామాలు..**

మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి దక్కకపోవడంతో ఆయన అనుచరులు పార్టీపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఈ క్రమంలో కాంగ్రెస్ నాయకులు ముందుగా బోధన్ పట్టణ బంద్‌కు పిలుపునిచ్చినప్పటికీ, అనివార్య కారణాల వల్ల ఆ పిలుపును రద్దు చేశారు.అయితే, పీసీసీ డెలిగేట్ గంగాశంకర్, మార్కెట్ కమిటీ శీల శంకర్, బోధన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొబ్బిలి శ్రీనివాస్ తమ పదవులకు రాజీనామా చేశారు.ఇదే బాటలో మరికొందరు తమ పదవులకు రాజీనామా చేసేందుకు సిద్ధమవుతున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... సీనియర్ నేత, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి అధిష్టానం మంత్రి పదవి ఇవ్వలేదని, దీనివల్ల స్థానిక ఎన్నికల్లో నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

**పార్టీ అధిష్టానంపై ఒత్తిడి..**

బోధన్ నియోజకవర్గం నుండి వస్తున్న ఈ రాజీనామాలు పార్టీ అధి ష్టానంపై తీవ్ర ఒత్తిడిని పెంచుతున్నాయి. ఒకవైపు ప్రభుత్వం స్థిరంగా ఉందని చూపించుకోవాల్సిన అవసరం ఉండగా,మరోవైపు ఈ అసంతృప్తి పార్టీకి నష్టం కలిగించే అవకాశం ఉంది. భవిష్యత్తులో ఈ పరిణామాలు ఎలా ఉంటాయో వేచి చూడాలి. పార్టీ అధిష్టానం ఈ పరిస్థితిని ఎలా చక్కదిద్దుతుంది అనే దానిపైనే అందరి దృష్టి కేంద్రీకృతమై ఉంది. సుదర్శన్ రెడ్డికి తగిన ప్రాధాన్యత లభిస్తుందా లేదా అనేది రాబోయే రోజుల్లో తేలుతుంది.

# అంతర్రాష్ట్ర పార్ధి దొంగల ముఠా సభ్యులు అరెస్ట్ రిమాండ్‌కు తరలిపు..

**నేరాలకు ఉపయోగిస్తున్న మారణాయుధాలు స్వాధీనం.. సిఐ సంతోషకుమార్**

**ఎస్.ఐ ఆంజనేయులు అభినందించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

గత ఆరు నెలలుగా కామారెడ్డి, నిర్మల్ మరియు నిజామాబాద్ జిల్లాలలో జాతీయ రహదారులపై జరుగుతున్న దారి దోపిడిలు మరియు ఇండ్లలో దోపిడి విషయమై గాంధారి పోలీస్ స్టేషన్ నందు Cr.No.83/2025 , 82 /2025 లలో కేసు నమోదు చేయడం జరిగింది అని ఎస్సై ఆంజనేయులు తెలిపారు. విధంగా పిట్లం, బీర్కూర్, సదాశివనగర్, మద్నూర్, తాడ్వాయి కామారెడ్డి జిల్లా కు సంబంధించిన పోలీస్‌స్టేషన్ల నందు, నిజామాబాద్ జిల్లా కు సంబందించిన ఇందాలవాయి పోలీస్ స్టేషన్ నందు, నిర్మల్ జిల్లాకు సంబంధించిన సొన్ పోలీస్ స్టేషన్ నందు కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి నేరాలలో నిందితులు రహదారుల పై ఆగి ఉన్న వాహన దారులను లక్ష్యంగా చేసుకొని వారి పై మారణా ఆయుధా లతో దాడి చేసి దారి దోపిడి కి పాల్పడుతూ , రహదా రులకి దగ్గరలో ఉన్న గ్రామాలలోని తాళాలు వేసి ఉన్న ఇండ్లను మరియు ఇండ్లలో ఎవరైనా ఉన్నట్టు అయితే వారి పై మారణా ఆయుధా లతో దాడి చేసి ఇండ్లలో దోపిడీలు, దొంగతనాలు చేస్తున్నారు. ఈ కేసుల విషయములో కామారెడ్డి జిల్లా ఎస్పి




శ్రీ యం. రాజేష్ చంద్ర ఐపిఎస్ ఉత్తర్వుల మేరకు డిఎస్పి ఎల్లారెడ్డి గారు కేసులను చేధించుటకై 2 స్పెషల్ టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 2 స్పెషల్ టీమ్ లలోని అధికారులు వారి వద్ద ఉన్న కొద్దిపాటి ఆధారాలకు సాంకేతిక పరిజ్ఞానం జోడించి దర్యాప్తును వేగవంతం చేసినారు. సోమవారం రోజు ఉదయం మొండిసడక చౌరస్తా నందు గాంధారి పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు రెండు ద్విచక్ర వాహనాలపై బాన్సువాడ నుండి గాంధారి వైపుకు వస్తు పోలీసు వారిని చూసి వారి వాహనాలను వదిలేసి పారిపోతుండగా గాంధారి పోలీసులు అట్టి ముగ్గురిని పట్టుకొని విచారించగా వారు నలుగురు సబ్యుల ఒక మూటగా ఏర్పడినారాని వారు గతంలో పలు నేరాలకు పాల్పడినట్లు తెలిపినారు. ప్రస్తుతం అంతరాష్ట్ర ముఠా లో (3) ముగ్గురు సభ్యులతో పాటుగా నేరానికి సంబండిచిన సొత్తును కొనుగోలు చేసిన వ్యక్తిని కూడా అరెస్ట్ చేసి కోర్టు యందు హాజరుపర్చడం జరుగుతుంది అని తెలిపారు. పరారీలో ఉన్న ముఠాలోని ఇంకో సభ్యుడుని (A2)- కూడా త్వరలో పట్టుకుంటామని ఎస్. ఐ ఆంజనేయులు తెలిపారు.

పార్ధి ముఠా సభ్యుల వివరాలు: A1- నాందేవ్ ఏ రాంకిషన్ A3- క్రిష్ణ బాబు షిండే, A4- రాథోడ్ అజిత్ రమేష్, A5. గజానంద్ రామారావు అదే A2-భాస్కర్ చౌహన్ వీరిపై గతంలో మహారాష్ట్రలోని ఉద్గిరి రూరల్,నీలంగా పోలీస్ స్టేషన్లో హత్య మరియు హత్యాయత్నం కేసులు నమోదు చేయబడ్డాయి పైన తెలిపిన ముఠా సభ్యులలోని నలుగురు నిందితులను (A1,A3 to A5) లను గాంధారి పోలీసు స్టేషన్ 83 /2025 కేసులో సెక్షన్ 309 (4) BNS (రాబరీ ) and Sec 25(1) Arms Act యందు అరెస్టు చేయడం జరిగింది. వీరిని కోర్టు ముందు హాజరుపరచడం జరుగుతుంది.

స్వాధీనం చేసుకున్న వాటి వివరాలు :బంగారం ఆభరణాలు- 3 తులలు, వెండి ఆభరణాలు -12 తులలు, కత్తులు -02, ఇనుపరాడ్డు -01, టార్చి లైట్స్ -02, పనాలు -02, అడ్జస్టేబుల్ స్పానర్ -01,మొబైల్ ఫోన్స్-03. కేసు దర్యాప్తులో చాకచక్యంగా ప్రదర్శించిన సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సదాశివనార్ సీఐ సంతోష్ కుమార్,ఎస్.ఐలు ఆంజనేయులు, రంజిత్, ఉస్మాన్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, సిసిఎస్ సిబ్బంది అయిన గణపతి, శ్రీనివాస్, రాజేందర్, శ్రావణ్, లక్ష్మీకాంత్, స్వామి, మైసయ్య, రవి, మిగతా సిబ్బంది ని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఐపీఎస్ అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి అభినందించినారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి






## తహసిల్దార్ విజయ్ సాగర్

## వర్ధన్నపేట లో బడిబాట కార్యక్రమంపై సమావేశం

**వర్ధన్నపేట,జూన్09,టైమ్స్ ఆఫ్ వార్త:**
ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని వర్ధన్నపేట తహసిల్దార్ విజయ్ సాగర్, ఎంపీడీవో వెంకటరమణ, ఎంఈఓ మామునూరు శ్రీధర్ లు అన్నారు. సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా ప్రజా ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులతో గ్రామసభను వర్ధన్నపేట పట్టణం, ఇల్లంద ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇల్లంద, వర్ధన్నపేట కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు విజయ, రంగా అనిల్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామస్తుల సమన్వయంతో మండలంలో విద్యార్థుల నమోదు శాతాన్ని ఎక్కువ గా పెంచడానినకి కృషి చేయాలని, గ్రామస్థాయిలో ఏపీపిసి కమిటీలు, విఓఏలు, మహిళా సంఘాలు, యువత, తల్లిదండ్రులు, అంగన్వాడీ లు ప్రతి రోజు బడిబాట కార్యక్రమంలో భాగస్వామ్యులై, ఇంటింటి ప్రచారం నిర్వహించి, ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను వివరించాలన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్, వర్క్ బుక్స్, మధ్యాహ్న భోజన సదుపాయం, అత్యాధునిక డిజిటల్ విద్యా, ఉన్నత చదువులు చదివి ఎంతో భోధన అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, తదితర అనేక సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అయ్యే విధంగా కృషి చేయాలన్నారు. ఎక్కువ అడ్మిషన్స్ వచ్చే విధంగా గ్రామస్థాయి కూడళ్లలో గ్రామ సభలు నిర్వహించి, అందరినీ భాగస్వాములను చేయాలని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అన్నీ రకాల మౌలిక వసతులు, మన ఊరు మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించి, ఉపాద్యాయుల కొరత లేకుండా చేసిందని, ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి స్థాయి డిజిటల్ విద్య అందిస్తోందని అన్నారు. విధ్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాలను వినియోగించుకొని ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయు రాలు బ్యులా బెట్రీస్, ఉపాధ్యాయులు డి.రాజకుమారి, టి.శ్రీనివాస్, జి.సురేష్, పి.రమణారావు, కుమారస్వామి, దేవయ్య, లలిత్ కుమార్, మదన్మోహన్, అశోక్, సునీత, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



# ఈటెల రాజేందర్, హరీష్ రావుల రహస్య భేటీనీ ప్రజలకు వివరించాలి

**కేసీఆర్, హరీష్ రావులకు అవినీతి భయం పట్టుకుంది**

**జైలుకు వెళ్తామని కేసీఆర్, హరీష్, ఈటెలలో ఆందోళన కనిపిస్తుంది**

**హరీష్ రావు ఇచ్చిన ప్రజెంటేషన్ తో ఒరిగింది ఏమీ లేదు**

**మామ అల్లుడితోపాటు మరికొందరు జైలుకు వెళ్లక తప్పదు**

**కాళేశ్వరం ప్రాజెక్టుతో ప్రజలపై ఆర్థిక భారం వేశారు**

**ప్రజలు కాదు కదా మిమ్మల్ని ఆ దేవుడు కూడా క్షమించడు**

**కాళేశ్వరం అవినీతితో బిఆర్ఎస్ పని అయిపోతుంది**

**వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం**




**వర్ధన్నపేట,జూన్09,టైమ్స్ ఆఫ్ వార్త:**
కేసీఆర్, హరీష్ రావులకు 10 సంవత్సరాల బిఆర్ఎస్ అవినీతి పాలనలో వారు చేసిన అవినీతి భయం పట్టుకుందని వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం అన్నారు. సోమవారం వర్ధన్నపేట లో ఏర్పాటు చేసిన సమావేశంలో వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బిఆర్ఎస్ నాయకులకు భయం పట్టుకుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై కమిషన్ వేయడంతో అందులో పాలుపంచుకున్న అవినీతిపరులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. లక్ష కోట్లు దుర్వినియోగం చేస్తూ అవినీతికి పాల్పడ్డ నాయకులను అధికారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. ఇన్ని రోజులు ఒకరినొకరు పట్టించుకోకుండా ఉన్న నాయకులు ఈటల రాజేందర్, హరీష్ రావుల చీకటి భేటీ పై ప్రజలకు వివరించాలని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అవినీతికి పాల్పడలేదని అబద్దాలను కప్పిపుచ్చుకునేందుకు హరీష్ రావు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో ఒరిగింది ఏమీ లేదని అన్నారు. మామ అల్లుడుతో పాటు అందులో అవినీతికి పాల్పడ్డ వారందరూ జైలుకు వెళ్లాక తప్పదన్నారు. ప్రాణహిత చేవెళ్లతో తక్కువ బడ్జెట్లో పూర్తయితుండే, కావాలని కాళేశ్వరం పేరిట డిజైన్ మార్చి లక్ష కోట్లు రాష్ట్రంపై రాష్ట్ర ప్రజలపై ఆర్థిక భారం వేశారని అన్నారు. కాళేశ్వరంలో చేసిన అవినీతితో బిఆర్ఎస్ పని రాష్ట్రంలో అయిపోయినట్లే అని వారి దుకాణం మూసుకోవాల్సిందే అని అన్నారు. మీరు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు, జిమ్మిక్కులు, మాయలు చేసిన ప్రజలు నమ్మేస్థితిలో లేరని అన్నారు. ఇప్పటికైనా చేసిన తప్పు ఒప్పుకొని ప్రజల ముందు అవినీతి వివరాలు వెల్లడిస్తే కొంచమైనా నమ్ముతారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం లో లక్ష కోట్లు అవినీతి జరిగినా, మళ్ళీ వారే కాంగ్రెస్ ప్రభుత్వం పై ఇప్పటికీ నోరు జారుతున్నారని అన్నారు. ప్రజలకు ఏది మంచో ఏది చెడో అన్నీ తెలుసని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం అన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

**పెట్రోల్ పంప్ ఏర్పాటు అనువైన స్థలాలను వెంటనే ఎంపిక చేయాలి**

**జూన్ 12న పండగ వాతావరణంలో పాఠశాలల పున ప్రారంభం చేయాలి**

**బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి సీతక్క**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త**



తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళా సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో పలు కార్యక్రమాలు చేపడుతున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) ,సి.ఎస్ కే.రామ కృష్ణా రావు లతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. లిఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలలో మహిళా సంఘాలకు పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు వల్ల 10 కుటుంబాలు బాగు పడతాయని మంత్రి అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీ కు అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నవంబర్ నాటికి జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలని ఈ మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని, చాలా జిల్లాలో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ల సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న పాఠశాలలో పునః ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణం లో పిల్లలకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేయాలని పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు.సీ.ఎస్ కె.రామ కృష్ణా రావు మాట్లాడుతూప్రస్తుతం రాష్ట్రంలో బడి బాట కార్యక్రమం నడుస్తుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభంలో తీసుకోవాల్సిన చర్యలు సంపూర్ణంగా చేపట్టాలని అన్నారు. విద్యార్థుల మీద, ఉపాధ్యాయుల జీతాలు పట్ల, పాఠశాలల మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని, సంపూర్ణంగా వినియోగం లోకి రావాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ వాణిజ్య వ్యాపార యూనిట్ల మహిళల చే గ్రౌండింగ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఏకరూప దుస్తులు కుట్టిన మహిళలందరికి కుట్టు కూలీ 75 రూపాయల ప్రభుత్వం విడుదల చేసిందని, ఈ నిధులను సంబంధిత మహిళలకు త్వరగా చేరేలా చూడాలని అన్నారు. 110 కోట్ల రూపాయలతో 22 నూతన జిల్లాలో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మిస్తుందని, వీటిలో ప్రభుత్వం 19 కోట్ల రూపాయల విడుదల చేసిందని, కలెక్టర్ స్థానిక పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో రివ్యూ నిర్వహించి పనులు వేగవంతం చేయాలని, నవంబర్ 19 నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం పూర్తి కావాలన్నారు. నారాయణపేట జిల్లాలో మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ ఏర్పాటు చేశామని , అదే విధంగా అన్ని జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ అనుకూలంగా ఉన్న 6 నుంచి 10 గుంటల భూమి గుర్తించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు,డిడబ్ల్యుఓ ధనమ్మ, జిల్లా విద్యాశాఖ అధికారులు, రాజేశ్వర్, అప్పారావు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం, వైద్య ఆరోగ్యశాఖ విభాగం సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్యాబినెట్ ఆమోదంతోనే కాళేశ్వరం

"మొదటి పేజీ తరువాయి"



కమిటీ చేసిన సిఫారసులను ప్రభుత్వం ఆమోదించిందని చెప్పారు. తాము ప్రజాప్రతినిధులమని, సాంకేతిక అంశాలపై తమకు సంపూర్ణ అవగాహన ఉండదని బదులిచ్చారు. ప్రాజెక్టులు ప్రతిపాదించిన తర్వాత కూడా నిర్మాణ స్థలాలను మార్చారని, నాగార్జునసాగర్‌ను తొలుత ఏలేశ్వరం వద్ద కట్టాలని ప్రతిపాదించారని, ఆ తర్వాత నందికొండకు మార్చారని, అదే విధంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టును తొలుత కుస్తాపురం వద్ద ప్రతిపాదించగా.. ఆ తర్వాత పోచంపాడుకు మార్చారని, రిజర్వాయర్లు ప్రతిపాదించిన తర్వాత మార్చిన దాఖలాలు పలు ప్రాజెక్టుల్లో ఉన్నాయని హరీశ్ గుర్తుచేశారు. కాళేశ్వరం ఇరిగేషన్ కార్పొరేషన్‌ను ఏ ఉద్దేశంతో ఏర్పాటు చేశారని కమిషన్ ప్రశ్నించగా.. రాష్ట్ర ఏర్పాటు అనంతరం భారీ ప్రాజెక్టుల నిర్మాణానికి సరిపడా నిధుల్లేవని, నిధుల సమీకరణ కోసం కాళేశ్వరం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశామని చెప్పారు. దీనికి కేంద్ర ప్రభుత్వ రుణ సంస్థలతో పాటు జాతీయ బ్యాంకుల నుంచే రుణాలు తీసుకున్నామని చెప్పారు. కాళే శ్వరం ప్రాజెక్టుకు తీసుకున్న రుణాలను కార్పొరేషన్ నుంచే చెల్లించాలని నిర్ణయం తీసుకున్నారా? అని ప్రశ్నించగా.. హైదరాబాద్ జంట నగరాల తాగునీటి అవసరాలు, ప్రాజెక్టు వెంట గ్రామాలకు తాగునీటిని ఇవ్వడం, పారిశ్రామిక అవసరాలకు ఇచ్చే నీటికి నిధులు వసూలు చేసి, వాటితో రుణాలను తిరిగి చెల్లించాలని అనుకున్నట్లు హరీశ్ తెలిపారు. రెండేళ్లపాటు కరోనా కారణంగా సాధ్యం కాలేదన్నారు. బ్యారేజీల నిర్మాణ స్థలాల అప్పగింతలో జాప్యం జరిగిందా? అని ప్రశ్నించగా.. పెద్దగా జరగలేదన్నారు. నిపుణుల కమిటీ సిఫారసులు అమలు చేశారా? అని అడగ్గా.. మేడిగడ్డ నుంచి నేరుగా ఎల్లంపల్లికి నీటిని తరలించాలని కమిటీ సూచించిందని హరీశ్ తెలిపారు. అయితే మార్గమధ్యంలో ఎన్‌టీపీసీతో పాటు సింగరేణి గనులు ఉండడంతో సాధ్యం కాదనే అమలు చేయలేదన్నారు. ఏ మేరకు నీటి నిల్వ సామర్థ్యం కలిగిన రిజర్వాయర్లు కట్టారని ప్రశ్నించగా.. కాళేశ్వరంలో 141 టీఎంసీల సామర్థ్యం కలిగిన రిజర్వాయర్లు నిర్మించామని తెలిపారు. బ్యారేజీల నీటి నిల్వకు ఆదేశాలు ఎవరిచ్చారని కమిషన్ ప్రశ్నించగా.. ఆ నిర్ణయం సాంకేతిక అధికారులదేనని హరీశ్ బదులిచ్చారు. బ్యారేజీల్లో పూర్తిస్థాయిలో నీటిని నిల్వ చేయాలని ప్రభుత్వం ఆదేశించలేదని, ఆ నిర్ణయం అధికారులే తీసుకున్నారని గుర్తుచేశారు.

# శుభాన్షు శుక్లా అంతరిక్ష యాత్ర రేపటికి వాయిదా

న్యూఢిల్లీ : భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా అంతరిక్ష యాత్ర వాయిదా పడింది. అమెరికా ప్రైవేట్ స్పేస్ సంస్థ యాక్సియం చేపడుతున్న మానవ సహిత అంతరిక్ష ప్రయోగం ఎఎక్స్4 మిషన్ 11వ తేదీకి వాయిదా పడింది. అమెరికాలోని కెనడీ స్పేస్ సెంటర్ నుంచి బుధవారంనాడు సాయంత్రం 5.30గంటలకు నింగిలోకి దూసుకెళ్తుందని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ వెల్లడించింది. మంగళవారం సాయంత్రం 5.52గంటలకు జరగాల్సిన ఈ ప్ర యోగం వాతావర ణం అనుకూలించని కారణంగా బుధవారానికి వాయిదా ప డ్డట్లు ఇస్రో తెలిపిం ది.స్పేస్‌ఎక్స్ ఫా ల్కన్ 9 రాకెట్ ద్వా రా శుభాన్షు అంతర్జాతీయ అంతరిక్ష కేం ద్రానికి(ఐఎస్ఎస్) వెళ్లనున్నారు. తద్వారా 41 ఏళ్ల తర్వాత రోదసీ యాత్ర చేయనున్న రెం డో భారతీయుడిగా రికార్డు సృష్టించనున్నారు. ఇంతకు ముందు రాకేశ్ శర్మ , రష్యా సహకారంతో అంతరిక్షయా నం చేసిన సంగతి తెలిసిందే. రాకేశ్ శర్మ అంతరిక్షంలోకి వెళ్లి 8 రోజులుండి తిరిగి వచ్చారు. రాకేశ్ శర్మను శుభా న్షు తన స్ఫూర్తి ప్రదాతగా భావిస్తుంటారు. శు భాన్షుతోపాటు పోలండ్, హంగరీకి చెందిన కమాండర్ పెగ్గీ విట్స న్, మిషనల్ స్పెషలిస్టులు టిబోర్ కపూ, స్లావోజ్ ఉజ్‌నాన్‌స్కీవిస్నీవెక్సీ బయలుదేరుతున్నారు. ఈ మిషన్‌కు శుభా న్షు శు క్లా పైలట్‌గా వ్యవహరింబోతున్నారు. నాసా సహకారంతో ఐఎస్ఎస్‌లో వివిధ శాస్త్రీయ పరిశోధనలు చేయనున్నారు. అంతరిక్ష కేంద్రం లో కనీసం రెండు వారాల పాటు ఉంటారు. తిరిగి ఎప్పు డు వచ్చేది ఇంకా షెడ్యూల్ నిర్ణయం కాలేదు. అంతరిక్ష కేంద్రంలో వివిధ ప్రపంచ సంస్థల నుంచి దాదాపు 60 వివిధ అంతరిక్ష పరిశోధనప్రయోగాలు చేయనున్నారు.యాక్సియమ్ స్పేస్ సంస్థ సహకారంతో ఇస్రో ఈ ప్రయోగానికి రూ. 550 కోట్లు ఖర్చు పెడుతోంది. భారత్‌కు సంబంధించి ఎనిమిది ప్రయోగాలను శుక్లా చేపట్టనున్నారు. నిజానికి మే 29 నే ఈ ప్రయోగం జరగాల్సి ఉండగా వాయిదా పడింది. తొలుత ఈ ప్రయోగాన్ని జూన్ 8 వ తేదీకి వాయిదా వేశారు. ఆ తర్వాత ఈ ప్రయోగం బుధవారానికి వాయిదా పడింది.

# ఎలక్ట్రిక్ బస్సులతో పర్యావరణ పరిరక్షణ

"మొదటి పేజీ తరువాయి"



ప్రజా ప్రభుత్వంలో మారుతున్న కాలానికి అనుగుణంగా కార్మికుల సంక్షేమం కోరుకుంటు నేడు అన్ని డిపోల్లోని ప్రాంతాల వారికి ఎలక్ట్రిక్ బస్సులు నడిపేందుకు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఆర్టీసీకి నెలకు రూ.330 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ తేజ్‌సనందలాల్ పవార్, ఎస్పీ నర్సింహ, ఆర్టీసీ ఈడీ కుశాల్‌ఖాన, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఎమ్మెల్యేలు నలమాద పద్మావతిరెడ్డి, మందుల సామేల్, రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన పటేల్ రమేషరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ సంక్షేమ కమిషన మెంబర్ చెవిటి వెంకన్నయాదవ్, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన కొప్పుల వేణారెడ్డి, వైస్ చైర్మన గట్టు శ్రీనివాస్, ఆర్టీసీ నల్లగొండ ఆర్ఎం జానరెడ్డి, డీఎం లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఆర్ఎంలు సుచరిత, భీంరెడ్డి, సీఐ సైదులు, ఏఎంఎఫ్ వీరాచారి, పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999